




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 12 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 356 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పచ్చ బంగారం 18 వేలు

రికార్డు ధర పలికిన పసుపు -పదేండ్లలో ఇదే గరిష్ఠ ధర



● 2లో

# మేం గేట్లు తెరిస్తే.. బీఆర్ఎస్ ఖాళీ!

-పార్టీలో మిగిలేది కేసీఆర్ కుటుంబమే
-నాడు మీ ఎమ్మెల్యేలనే సీఎం కలవలేదు.. నేడు విపక్షాన్నీ కలుస్తున్నాం
-ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే అండ.. కాపాడుకుంటాం అంటున్నారు
-పేడిమూతోడు.. దూలం లెక్క పెరిగినోడు.. కాళేశ్వరాన్ని కూల్చారు
-కేసీఆర్ ఒక చార్లెస్ శోభరాజ్.. అంతర్జాతీయంగా రాష్ట్రం పరువు తీశాడు
-బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై వస్తే తెలంగాణ ప్రజలు చెప్పుతో కొడతారు
-మణుగూరు 'ప్రజాదీవెన' సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
-మీరు ఇళ్లు కట్టించిన చోటే ఓట్లడగండి.. కేసీఆర్, మోదీలకు రేవంత్ సవాల్
-'డబుల్' పేరుతో ఓట్ల వ్యాపారం.. మోసాన్ని గ్రహించి ప్రజలు బొంద పెట్టారు
-ఇంటి స్థలం ఉంటే 5 లక్షల సాయం.. ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు: రేవంత్
-ఐదో గ్యారెంటీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి శ్రీకారం








**భద్రాచలం/మణుగూరు, మార్చి 11 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంటే చూడలేక కేసీఆర్ కుటుంబం అంతా శాపనార్థాలు పెడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగుతుందా? అని ప్రశ్నించారు. సోమవారం ఆయన మంత్రివర్గ సహచరులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించారు. భద్రాచలంలో పార్టీ ఆరు గ్యారెంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభించారు. అనంతరం మణుగూరులో

మిగతా 2లో..

## యాదాద్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు హాజరు.. మంత్రులు భట్టి, సురేఖ, ఉత్తమ్, కోమటిరెడ్డి కూడా



యాదాద్రి, మార్చి 11 (అక్షరం న్యూస్) : యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి వార్షిక తిరు కల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరంతా హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రితో పాటు ఉదయమే వచ్చారు. మంత్రి కొండా సురేఖ రోడ్డు మార్గంలో యాదగిరిగుట్ట చేరుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి యాదగిరిగుట్టకు వచ్చిన రేవంత్‌రెడ్డికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సీఎం, మంత్రులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. గర్భాలయంలో సీఎం, ఆయన భార్య గీతారెడ

మిగతా 2లో..

## అభ్యర్థులు నియోజకవర్గం దాటి వెళ్లొద్దు..

**వారి వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్**
**సమీక్షలో అభ్యర్థులకు సీఈసీ ఆదేశం**
**ఆన్‌లైన్‌లో పాల్గొన్న సీఈవో వికాస్‌రాజ్**

**హైదరాబాద్, మార్చి 11(అక్షరం న్యూస్):** ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమకు కేటాయించిన నియోజకవర్గం దాటి వెళ్లొద్దని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్‌కుమార్ ఆదేశాలు జారీచేశారు. ప్రతి అభ్యర్థి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటుచేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.దేశవ్యాప్తంగా ఉన్న 2,100 మంది పోలీస్, జనరల్, ఎక్స్‌పెండిచర్ అభ్యర్థులతో ఎన్నికల ఏర్పాట్లపై సోమవారం ఆయన ఢిల్లీలో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) వికాస్‌రాజ్ ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈసీ రాజీవ్‌కుమార్ మాట్లాడారు.




## నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు

భారత్‌లో నెలవంక దర్శనం
ముస్లింలకు సీఎం శుభాకాంక్షలు



**చార్మినార్ మార్చి 11 (అక్షరం న్యూస్):**

భారత్‌లో సోమవారం నెలవంక దర్శనంతో దేశవ్యాప్తంగా మంగళవారం నుంచి ముస్లింల ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇస్లామిక్ సంవత్సరంలో రంజాన్ మాసానికి చాలా ప్రత్యేకత ఉంది. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లింలు భావిస్తారు. అలాగే ఎంతో శుభప్రదమైన ఈ నెలలో నరకలోక ద్వారాలు మూసుకుని, స్వర్గలోకపు ద్వారాలు తెరుచుకుంటాయని వారు నమ్ముతారు. దేవునిపై విశ్వాసాన్ని, భయభక్తులను, భక్తిశ్రద్ధలను తెలుపుకునేందుకు ముస్లింలు రోజా (ఉపవాస దీక్షలు) పాటిస్తారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తూ ఐదుపూటలా నమాజు, ఇషా తరువాత

మిగతా 2లో..

## మద్యం లిఫ్టింగ్ బంద్

**రాష్ట్ర వ్యాప్తంగా నిలిపేసిన వ్యాపారులు**
**ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖల మధ్య 'ఈ-వేబిల్లుల' పంచాయితీనే కారణం**



**హైదరాబాద్, మార్చి 11 (అక్షరం న్యూస్ ):** మద్యం వాహనాలకు సంబంధించి కొన్నాళ్లుగా వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖల మధ్య నెలకొన్న 'ఈ-వేబిల్లుల' వివాదం చివరికి రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా చేసింది. డిపోల నుంచి మద్యం రవాణా వాహనా లు బయటకు రాగానే ఈ-వేబిల్లులు లేవంటూ వాహనాలను వాణిజ్య పన్నుల అధికారులు సీజ్ చేస్తుండటంతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా వైన్‌షాప్ ఓనర్లు మద్యం లిఫ్టింగ్‌ను నిలిపివేసి, డిపోల ముందు నిరసనకు దిగారు. ఫలితంగా రాష్ట్రంలోని 19మద్యం డిపోలు పనిచేయలేదు. ఫలితంగా రాష్ట్ర ఖజానాకు రూ.150 కోట్ల రాబడికి గండిపడింది. రాష్ట్రంలోని వైన్ షాపులు, బార్ల ఓనర్లు ఎక్సైజ్ శాఖ ఆధీనంలోని 19 మద్యం డిపో ల నుంచి మద్యం, బీరును లిఫ్ట్ చేస్తుంటారు. ఈ డిపోల నుంచి వ్యాన్లు, ఇతర పెద్ద వాహనాల ద్వారా తమ వైన్ షాపుల వరకు తీసుకెళుతుంటారు. అయితే మద్యం రవాణా వాహనాలకు 'ఈ-వేబిల్లులు' ఉండాల్సిందేనంటూ వాణిజ్య పన్నుల శాఖ పట్టుబడుతుండగా.. అవసరం లేదని ఎక్సైజ్ శాఖ చెబుతోంది. శనివారం నుంచి ఈ వ్యవహారం ఎటూ తేలకపోవడంతో ఎక్కడికక్కడ వాణిజ్య పన్నుల శాఖ అధికారులు మద్యం రవాణా వాహనాలను సీజ్ చేస్తున్నారు. మద్యంతో కూడిన వ్యాన్లను పోలీస్ స్టేషన్లలో పెట్టేస్తున్నారు. సమస్య జఠిలంగా మారడంతో సోమవారం రాష్ట్రంలోని వైన్‌షాపు ఓనర్లు మద్యం లిఫ్టింగ్‌ను నిలిపేశారు. దాదాపు 200మంది వరకు

మిగతా 2లో..

## అమల్లోకి సీఏఏ

-పౌరసత్వ సవరణ చట్టం నిబంధనలు
-నోటిఫై చేస్తూ కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు
-పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్ నుంచి వలస వచ్చిన
-ముస్లిమేతరులకు భారత పౌరసత్వాన్ని ప్రసాదించే చట్టం
-ఎలాంటి పత్రాలూ లేకున్నా
-వాగ్దానాన్ని మోదీ నెరవేర్చారు: అమిత్‌షా
-ఒక వర్గాన్ని ఏకీకృతం చేసేందుకే సీఏఏ అమలు: విపక్షాలు



● 2లో

## ముస్లింలంటే చిన్నచూపు..

గాడ్సే ఆలోచనల ప్రతిరూపమే : అసదుద్దీన్ ఒవైసీ

ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వివాదాస్పద 'సిటిజన్‌షిప్ అమెండ్‌మెంట్ యాక్ట్-2019'ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో సీఏఏపై తన అభిప్రాయం మారబోదని



మిగతా 2లో..

# మేం గేట్లు తెరిస్తే..
# బీఆర్ఎస్ ఖాళీ!

జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజాదీవెన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో కేసీఆర్ కుటుంబంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలంటూ సిగ్గు లేకుండా తమకు నీతులు చెబుతున్న కేటీఆర్ వారి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పదేళ్లయినా అమలు కాని విషయాన్ని ఏనాడైనా ఆలోచించాడా? అని సీఎం ఎద్దేవా చేశారు. "అరే సన్నాసీ... పేడి మూతి బోడిలింగం గాడివి, నువ్వూ నీ బావ ఇద్దరూ బిల్లా రంగాలే. పేడిమూతోడు శానా మాట్లాడుతుండు. అరే సన్నాసీ మళ్లీ చెబుతున్నా. బీఆర్ఎస్ అంటే బిల్లా రంగా సమితేరా. మీ అయ్య చార్లెస్ శోభరాజేరా. రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో పరువు తీసిండ్రా" అంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. హరీశ్‌రావు దూలం లెక్క పెరిగిండు కానీ దూడకు ఉన్న బుద్ధి కూడా లేదంటూ విమర్శించారు. బిల్లా రంగాలు తోడు దొంగలుగా మారి కాళేశ్వరాన్ని కూల్చేశారని, మేడిగడ్డ మేడిపండైందని, అన్నారం పగిలిందని, సుందిళ్ల సంకనాకిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ అని ప్రాజెక్టులు కడితే సీతారామ అని పేరు మార్చి, కోట్లు కొల్లగొట్టి, ఖమ్మం జిల్లాకు తాగడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి తీసుకొచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని, ఇద్దరూ ఒక్కటై కాంగ్రెసను ఓడించాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అందుకే, బీజేపీ తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తే ఆ తొమ్మిది స్థానాల్లో బీఆర్ఎస్ ఇంతవరకు అభ్యర్థులను ప్రకటించలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ నాలుగు చోట్ల అభ్యర్థులను ప్రకటిస్తే ఆ నాలుగు చోట్ల బీజేపీ వాళ్లు ఇంతవరకు అభ్యర్థులను ప్రకటించలేదన్నారు. పరస్పరం పోటీ లేకుండా అభ్యర్థులను ప్రకటిస్తున్న రెండు పార్టీల తీరే కాంగ్రెసను ఓడించేందుకు వీళ్లిద్దరూ కుమ్మక్కయ్యారనడానికి నిదర్శనమని చెప్పారు. మీ మధ్య పొత్తు లేకుంటే ఖమ్మంలో ఇంకా ఎందుకు నామా నాగేశ్వర్‌రావు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయలేదని, మహబూబాద్‌లో మాలోతు కవితను, కీలకమైన మెదక్‌లో అభ్యర్థిని ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. నిజామాబాద్‌లో కేసీఆర్ కూతురికి టికెటిస్తే ఓటర్లు బండకేసి కొడతారని అనుమానం వచ్చిందా? అన్నారు. రెండు పార్టీలూ కలిసి కనిపిస్తే తెలంగాణ ప్రజలు చెప్పుతో కొడతారన్నారు. చీకట్లో ఒప్పదం చేసుకుని మోదీ కేసీఆర్‌లు అలాయ్ బలాయ్ చేసుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీపై కలిసి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యంలో పథకాలు స్పష్టంగా అమలు చేస్తున్న తరుణంలో 14 సీట్లలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ రోజుకోసారి అంటున్నారని, ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో ఎలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తారో చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చాలామంది రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గత పదేళ్లలో ముఖ్యమంత్రిని కలిసే భాగ్యం కలగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రులు, ముఖ్యమంత్రి సహా అందరం అందరికీ అందుబాటులో ఉంటున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఐదేళ్లు కాపాడే బాధ్యత తమదేనని తనను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని ప్రస్తావించారు. తాను అనుకుని గేట్లు తెరిస్తే కేసీఆర్ కుటుంబం తప్ప ఆ పార్టీలో ఎవరూ మిగలరని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇందిరమ్మ రాజ్యానికి అండగా నిలబడతారని చెప్పారు.

తాము రాజనీతితో ముందుకు వెళ్లాలని అనుకుంటున్నామని, అనవసరంగా తమతో గోక్కోవద్దని, గోక్కున్న వారు ఎవరూ బాగు పడలేదని రేవంత్‌రెడ్డి హితవు చెప్పారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎక్కడుందని అన్నారని, నిజానికి కాంగ్రెసకు కార్యకర్తలే వేయి ఏనుగుల బలమని సీఎం వ్యాఖ్యానించారు. కార్యకర్తలకు ఎవరు అడ్డం వచ్చినా పండబెట్టి తొక్కే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే హామీ ఇచ్చిన పథకాలు అమలు చేస్తున్నామని, 30 వేల ఉద్యోగాలు అందించామని ప్రస్తావించారు. తెలంగాణ ఉద్యమానికి అరవై ఏళ్ల క్రితమే ఊపిరి పోసింది ఖమ్మం జిల్లా అని రేవంత్ కొనియాడారు. మాట తప్పని సోనియమ్మ తెలంగాణ బిడ్డల ఆకాంక్షను నెరవేర్చారని, చైతన్యం కలిగిన ఖమ్మం ప్రజలు మూడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసకే పట్టం కట్టారని ప్రశంసించారు. అందుకే జిల్లాకు మూడు మంత్రి పదవులు, ఒక రాజ్యసభ పదవి వరించాయని ప్రస్తావించారు. మన్మోహన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన బలరాంనాయక్‌ను మహబూబాబాద్ ఎంపీగా లక్షన్నర మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ మీదా రేవంత్ విరుచుకుపడ్డారు. "మీ జిల్లాలో ఒక చప్రాసి ఉండూ... ఒంటికన్ను శివరాసన్ ఏడున్నాడు? బాగా నీలిగిండు. మా కార్యకర్తలపై అనేక కేసులు పెట్టించిండు" అన్నారు.

ఇందిరమ్మ ఇల్లులేని ఊళ్లో ఓట్లడగం

గత పదేళ్ల పాలనలో కేసీఆర్, మోదీలు పేదలకు ఇళ్లిస్తామని చెప్పి మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. డబుల్ బెడ్రూం పథకం కింద కేసీఆర్ ఇళ్లు కట్టించిన ఊళ్లలో, పీఎంఏవై పథకం కింద మోదీ ఇళ్లు కట్టించిన ఊళ్లలో తాము ఓట్లు అడగబోమని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళు కట్టించిన గ్రామాల్లో ఆ రెండు పార్టీల వారు ఓట్లు అడక్కుండా ఉండాలని రేవంత్‌రెడ్డి సవాలు విసిరారు. ఐదో గ్యారెంటీ రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు పథకానికి సోమవారం భద్రాచలంలో రేవంత్ శ్రీకారం చుట్టారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్కలు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రేవంత్ మాట్లాడుతూ, పేదలకు ఇల్లు అనేది ఆత్మగౌరవంతో కూడుకున్నదని చెప్పారు. అందుకే, తమ ప్రభుత్వం పేదలకు సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించబోతున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల హక్కు పత్రాలు కూడా ఆడబిడ్డల పేరుతోనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇల్లు లేని పేదలకు సొంత స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం అందిస్తామని అన్నారు. లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీలయితే రూ.6 లక్షలు ఇస్తామని చెప్పారు. గత పదేళ్లలో డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో కేసీఆర్ ఓట్ల వ్యాపారం చేశారని రేవంత్ వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్లపై హేళనగా మాట్లాడారని ప్రస్తావించారు. డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టుకుంటే కూతురు, అల్లుడొస్తే ఇబ్బంది ఉండదు అంటూ కట్లు కథలు చెప్పి మోసం చేసి గెలిచారన్నారు. పేదలకు మాత్రం ఇళ్లు ఇవ్వలేదన్నారు. అందుకే, ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని బొందపెట్టి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను ఎప్పుడూ నమ్మలేదన్నారు. ఆయన్ని దూరంగానే పెట్టారని ప్రస్తావించారు. గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కో సీటు మాత్రమే వచ్చిందన్నారు. ఏపీలో ఉన్న ఐదు గ్రామాల విలీనం సమస్యతో పాటు గోదావరి వరద వస్తే భద్రాచలం పట్టణంలోకి వరద వస్తున్న సమస్యను, ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. వీటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని సభాముఖంగా హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన 48 గంట ల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం ప్రకటించామని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల వ్యవధిలోనే రూ.500 సిలిండర్ పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. పేదలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు అందించామని, ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టించి చూపిస్తామని చెప్పారు. కేసీఆర్, మోదీలా అబద్దాల హామీలకే పరిమితం కాబోమని, వీటికోసం బ డ్జెట్లో నిధులు కేటాయిస్తామని ప్రకటించారు.. 2022 నాటికి పేదలందరికి ఇల్లు ఇస్తామని చెప్పి బీజేపీ మోసం చేసిందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని హామీ ఇచ్చి అప్పుల్లోకి నెట్టిన ఘనత కూడా మోదీదేనని వ్యాఖ్యానించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని మోదీ నెరవేర్చి ఉంటే పదేళ్లలో రాష్ట్రాని కి రూ.70 లక్షల ఉద్యోగాలు వచ్చి ఉండేవన్నారు. సీఎం, సహచర మంత్రులు కలిసి లబ్ధిదారులకు రూ.5 లక్షల చొప్పున చెక్కుతో ఇళ్ల మంజూరు హక్కు పత్రాలు అందజేశారు.

సంపదను పెంచుతాం.. పేదలకు పంచుతాం: భట్టి

ప్రతీ పేదవాడికి ఇల్లు అందించాలన్న లక్ష్యంతో రామయ్య సాక్షిగా సోమవారం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సందర్భం స్వర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాదీవెన సభలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు ప్రభుత్వానికి భారం కాబోతోందని వ్యాఖ్యానించారు. సంపదను పెంచి పేదలకు పంచుతామనీ ఎన్నికల ముందే చెప్పామని అది తప్పకుండా పాటిస్తామని ప్రకటించారు.

# మద్యం లిఫ్టింగ్ బంద్

యజమానులు నాంపల్లిలోని ఎక్సైజ్ కమిషనరేట్‌కు తరలివచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సాయంత్రం ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, వాణిజ్య పన్నుల కమిషనర్ టీకే శ్రీదేవిని సచివాలయానికి పిలిపించి మాట్లాడారు. సమస్య ఎందుకు తలెత్తింది, దానికి పరిష్కారమేమిటన్న అంశాలపై వారితో సీఎస్ చర్చించారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు ఆమె ప్రయత్నించినట్లు తెలిసింది. విచిత్రమేమిటంటే, వాణిజ్య పన్నులు/ఎక్సైజ్ శాఖలకు సునీల్‌శర్మే ప్రత్యేక ప్రధాన కార్యదర్శి. అయితే సమన్వయ లోపం కారణంగా మద్యం లిఫ్టింగ్‌ను బంద్ పెట్టే పరిస్థితి ఏర్పడింది. ఖమ్మం, హైదరాబాద్ తదితర ప్రాంతా ల్లో శనివారంనుంచి ఇప్పటిదాకా 50 వా హనాలను సీజ్ చేశారు. వాహనంలో ఉన్నవారికి నోటీసులు ఇచ్చారు. ఒక్కో వాహనానికి రూ.10 లక్షలకు పైగా పెనాల్టీని వేస్తున్నారు. బెంబేలెత్తిపోయిన వైన్ షాపు ఓనర్లు చివరికి మద్యం లిఫ్టింగ్‌నే బంద్ పెట్టారు. ఎక్సైజ్ శాఖ మాత్రం లిక్కర్ రవాణా వాహనాలకు 'ఈ–వేబిల్లులు' అవసరం లేదని చెబుతోంది .

2018లోనే మినహాయింపు

వాస్తవానికి మద్యాన్ని డిపోల నుంచి విడుదల చేయడానికి ముందే దానిపై 70% విలువ ఆధారిత పన్ను(వ్యాట్) పడుతోంది. మద్యాన్ని తరలించే వాహనాల కోసం ఇదివరకు 'టాన్స్‌పోర్ట్ పర్మిట్లు' ఇచ్చేది. కాగితం దండగ అన్న కారణంతో.. ప్రస్తుతం అలాంటి పర్మిట్లు ఇవ్వడం లేదు. అయినా ఎలాంటి రవాణా పర్మిట్లు లే కుండానే కొన్నేళ్లుగా మద్యాన్ని డిపోల నుంచి తరలిస్తున్నారు. ఇప్పుడే ఈ సమస్య ఎందుకు తలెత్తుందన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. నిజానికి మద్యం రవాణా వ్యాన్లు, పెట్రోలు, డీజిల్ రవాణా ట్యాంకర్లకు 'ఈ–వేబిల్లుల' నుంచి మినహాయింపునిస్తూ 2018లో రాష్ట్ర ప్రభు త్వం జీవో జారీ చేసింది. ఈ దృష్ట్యా ఎక్సైజ్ శాఖ ఇచ్చే ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్లతో మద్యాన్ని డిపో నుంచి మద్యం షాపు వరకు రవాణా చేసుకోవచ్చు. ఈ ఫిబ్రవరి 29న వాణిజ్య పన్నుల కమిషనర్ టీకే శ్రీదేవి ఒక సర్క్యులర్ జారీ చేశారు. అంతర్రాష్ట్ర మద్యం రవాణాకు తప్పకుండా 'ఈ–వేబిల్లులు' ఉండాలని, లేనట్లయితే.. వాహనాలను సీజ్ చేయాలంటూ వాణిజ్య పన్నుల శాఖ క్షేత్ర స్థాయి డిప్యూటీ, అసిస్టెంట్ కమిషనర్లను ఆదేశించారు. అంటే.. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు మద్యాన్ని సరఫరా చేస్తేనే.. 'ఈ–వేబిల్లుల'ను చూడాలి. కానీ... వాణిజ్య పన్నుల అధికారులు రాష్ట్రంలోని ఒక మద్యం డిపో నుంచి ఒక వైన్ షాపునుకు మద్యాన్ని తరలిస్తున్న వాహనాలను కూడా సీజ్ చేస్తున్నారు.

# అమల్లోకి సీఏఏ

న్యూఢిల్లీ, మార్చి 11: సరిగ్గా సార్వత్రిక ఎన్నికలకు ముందు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఎప్పుడో 2019లో ఆమోదించిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ).. ఇప్పుడు అమల్లోకి తీసుకొస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌లో మత మైనారిటీలుగా హింసకు గురై.. ఎలాంటి పత్రాలూ లేకుండా 2014 డిసెంబరు 31కి ముందు మనదేశానికి వలస వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం ఇచ్చే చట్టమిది. ఆయా దేశాల నుంచి ఇక్కడికి వచ్చినవారిలో ముస్లింలు మినహా మిగతా మతాలవారికి.. హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు, క్రైస్తవులకు ఈ చట్టం కింద మన పౌరసత్వం ఇస్తారు. దీనికి దరఖాస్తు ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ఉంటుందని.. ఇందుకోసం ఒక వెబ్‌సైట్‌ను రూపొందించామని కేంద్ర హోం శాఖ అధికార ప్రతినిధి తెలిపారు. ఈ చట్టం కింద మన పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునేవారిని ఎలాంటి పత్రాలూ అడగబోమని ఆయన వెల్లడించారు. మతప్రాతిపదికన పౌరసత్వాన్ని ఇచ్చే ఈ వివాదాస్పద చట్టం 2019 డిసెంబరులో.. ఉభయ సభలతోపాటు, రాష్ట్రపతి ఆమోదం కూడా పొందిన సంగతి తెలిసిందే. అయితే, నిబంధనలు నోటిఫై చేయనందున ఇన్నాళ్లుగా అమల్లోకి రాలేదు. నిజానికి ఏదైనా చట్టం రాష్ట్రపతి ఆమోద ముద్ర పొందాక.. ఆరునెలల లోపే దానికి సంబంధించిన నిబంధనలను రూపొందించి విడుదల చేయాలని పార్లమెంటరీ వర్క్ మాన్యువల్ చెబుతోంది. అలా కాని పక్షంలో మరింత గడువు కావాలని సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీని కోరాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే కేంద్ర హోం శాఖ 2020 నుంచి పొడిగింపులు కోరుతూ వస్తోంది. సోమవారం విడుదల చేసిన నిబంధనలు.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌లో మత మైనారిటీలుగా ఉన్నవారు మనదేశ పౌరసత్వాన్ని పొందడానికి ఉపకరిస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఆయా దేశాల్లో నివసించే హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రిస్టియన్లకు మన రాజ్యాంగ నిర్మాతలు చేసిన వాగ్దానాన్ని ప్రధాని మోదీ నెరవేర్చారని కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందే ఈ చట్టాన్ని అమల్లోకి తెచ్చి తీరుతామని ఆయన ఇటీవలికాలంలో పలు సందర్భాల్లో ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా... ఒక వర్గాన్ని ఏకీకృతం చేసేందుకే సరిగ్గా లోక్‌సభ ఎన్నికలకు ముందు మోదీ సర్కారు ఈ ఉత్తర్వులు జారీ చేసిందని కాంగ్రెస్ సహా పలు పార్టీలు మండిపడ్డాయి. ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాల వెల్లడికి ఎస్‌బీఐకి మరింత గడువు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తిరస్కరించడంతో.. పత్రికల్లో దానిపై పతాక శీర్షికల్లో వచ్చే వార్తలను ఆపడానికే మోదీ సర్కారు హుటాహుటిన సీఏఏ నిబంధనలను విడుదల చేసిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్ ఆరోపించారు. నిబంధనలు నోటిఫై చేయడానికి తొమ్మిదిసార్లు పొడిగింపులు కోరి.. ఇప్పుడు సరిగ్గా ఎన్నికల ముందు విడుదల చేయడమంటే, అది ఎన్నికల్లో ఒక వర్గాన్ని.. ప్రత్యేకించి పశ్చిమబెంగాల్, అసోంలో ఒక వర్గాన్ని పోలరైజ్ చేయడం కోసమేనని జైరామ్ రమేశ్ దుయ్యబట్టారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ చట్టాన్ని.. మతపరంగా విభజించే చట్టంగా అభివర్ణించారు. తమ రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు కానీయబోమని స్పష్టం చేశారు. కాగా.. 2019లో ఉభయసభల ఆమోదం పొందాక ఈ చట్టాన్ని నిరసిస్తూ వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఆందోళనల్లో, పోలీసు చర్యల్లో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో.. సోమవారం డిల్లీలోని షాహీన్ బాఘ్, జామియా తదితర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

కీలకాంశాలు

పాక్, అఫ్గాన్, బంగ్లాదేశ్ నుంచి.. 2014 డిసెంబరు 31కి ముందు ఇక్కడికి వలస వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం ఇచ్చే లక్ష్యంతో రూపొందించిన చట్టమిది. దీని ప్రకారం..

అలా వచ్చి మనదేశ పౌరసత్వం కోరేవారు గడిచిన ఏడాది మొత్తం భారత్‌లో నివసించి ఉండాలి. గత పద్నాలుగేళ్లలో కనీసం ఐదేళ్లు ఇక్కడ గడిపి ఉండాలి. గతంలో ఈ వ్యవధి 11 సంవత్సరాలుగా ఉండేది.

రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో పొందుపరచిన.. అసోం, మేఘాలయ, మిజోరాం, త్రిపురలోని గిరిజన ప్రాంతాలను ఈ చట్టంలో మినహాయించారు.

ఏ భారతీయుడి పౌరసత్వాన్నీ ఈ చట్టం కింద తొలగించరు. పైన పేర్కొన్న మూడు దేశాల్లో మతపరమైన అణచివేతకు గురవుతూ.. భారత్‌కు తప్ప వేరే ఏ దేశానికీ వెళ్లే దిక్కులేని ముస్లిమేతరులకుమన పౌరసత్వం కల్పించడమే ఈ చట్టం లక్ష్యం.

## ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.

హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం /అక్షరం న్యూస్ : బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో విఫలమయిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రంలోని జి.ఎస్.ఆర్.గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్.కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చి నేడు ఆ హామీలను అమలుచేయడం విస్మరిచిందన్నాడు.బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతుందని అన్నాడు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటుతున్న ఇంకా ఏం అభివృద్ధి పనులు చేయడం లేదని అన్నాడు. పల్లెల్లో, పట్టణాల్లో నీళ్లు లేక ప్రజలు ట్యాంకర్ల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కరువు వచ్చిందని అన్నాడు.గత పది ఎండ్లలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడు ఎలాంటి కరువు పరిస్థితి లేదన్నాడు.ప్రజాపాలన అని హడావిడి చేశారే కానీ ఏనాడు ప్రజల సమస్యలు పరిష్కరించింది లేదన్నాడు.మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆదరణ కొల్పోతున్నదన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.పార్టీకి ప్రజల మద్దతు ఉంటుందన్నాడు.ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు తెలియచేయాలని పిలుపునిచ్చారు.పరకాల నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ మన ఎంపి అభ్యర్థికి ఇవ్వాలని అన్నారు.కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.బి.ఆర్.ఎస్.కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నాడు.అకారణంగా మా పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని అన్నాడు.కొంత మంది వారి స్వార్థం కోసం కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరుతున్నారని వారి వల్ల బి.ఆర్.ఎస్.పార్టీకి నష్టం ఏమీలేదని అన్నాడు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్.నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చ బంగారం 18 వేలు

ఖలీల్‌వాడి/మెట్‌పల్లి/ఖమ్మం వ్యవసాయం, మార్చి 11: మునుపెన్నడూ లేని విధంగా పసుపు రేట్లు ఈ ఏడాది సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. నిజామాబాద్ మార్కెట్‌లో సోమవారం గరిష్ఠంగా రూ.18,299 ధర పలికింది. గత చరిత్రను తిరగరాస్తూ కొత్త ధర నమోదు కావడం విశేషం.

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం పసుపు క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.16,205 పలికింది. పసుపు కాడి (కొమ్ము)కు ఈ ధర పలుకడం గడిచిన పదేండ్లలో ఇదే తొలిసారి అని మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో తేజా మిర్చి గరిష్ఠ ధర సోమవారం రూ.20,650కే పరిమితమైంది. మధ్యరకం ధర రూ.19 వేలు, కనిష్ఠ ధర రూ.13,800 పలికింది. రోజురోజుకూ ధర పతనమవుతుండటంతో రైతులు సరుకును కోల్డ్ స్టోరేజీలకు తరలిస్తున్నారు

# యాదాద్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

మంత్రులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సీఎం దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ప్రధానాలయంలో అర్చకులు, వేద పండితులు స్వామివారి ఆశీర్వచనాలు నిర్వహించగా, అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అద్దాల మండపంలో సీఎంకు స్వామివారి చిత్రపటం జ్ఞాపికను అందజేశారు. ప్రధానాలయ విమాన గోపురం స్వర్ణతాపడం పనులపై త్వరలో సమీక్ష నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. స్వర్ణ తాపడానికి 65 కిలోల బంగారం అవసరమని, ప్రస్తుతం 10 కిలోల బంగారం, 20 కిలోలకు సరిపడా నగదు ఉందని ఈవో రామకృష్ణారావు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో సమీక్ష నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు. సీఎం కార్యక్రమానికి వచ్చిన స్థానిక కాంగ్రెస్ నేతలను అనుమతించక పోవడంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సీఎం యాదాద్రి టూర్ గంటన్నరలో ముగిసింది.

భద్రాద్రి ఆలయంలో ప్రత్యేక పూజలు

సీఎం హోదాలో రేవంత్ సోమవారం తొలిసారి భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. యాదగిరిగుట్టలో దర్శనం అనంతరం రేవంత్‌బీ భట్టి, పలువురు మంత్రులు హెలికాప్టర్‌లో నేరుగా భద్రాచలం వచ్చారు. మంత్రులు తుమ్మల, పొంగులేటి, అధికారులు, ఎమ్మెల్యేలు సీఎంకు స్వాగతం పలికారు. సీఎం, మంత్రులు నేరుగా సీతారామచంద్రస్వామి ఆలయానికి చేరుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. అర్చకులతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఆ తర్వాత రేవంత్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభకు వెళ్లిపోయారు.

## నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు

తరావీహ్ (ప్రత్యేక ప్రార్థనలే)తో పాటు అర్ధరాత్రి పూట తహజ్జుద్ నమాజ్ పేరుతో ఏకాంత ఆరాధనలో లీనమవుతుంటారు. చివరి పది రోజులలో ఎతేకాఫ్ పాటిస్తారు. అలాగే ధనవంతుడైన ప్రతి ముస్లిం దానధర్మాలకు అధిక ప్రధాన్యమిస్తారు. తమ ఆస్తిలో రెండున్నర శాతం తీసి పేదలకు పంచిపెడతారు. నెల రోజుల అనంతరం నెలవంక దర్శనంతో ఉపవాస దీక్షలను ముగించి రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్)ను జరుపుకుంటారు. మరోవైపు రంజాన్ నెలవంక దర్శనంతో సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని పాతబస్తీలో మటన్, చికెన్ షాపులు, కూరగాయల మార్కెట్‌లు, కిరాణా షాపులు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

ముస్లింలకు సీఎం రంజాన్ శుభాకాంక్షలు

నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లింలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందని అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. ముస్లింల సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ముస్లింలంటే చిన్నచూపు..

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ స్పష్టం చేశారు. ఇది విభజన చట్టం అని.. ముస్లింలను రెండో తరగతికి పంపాలన్న గాడ్సే ఆలోచనలకు ఇది ప్రతిరూపమని ఆరోపించారు.

వలస వచ్చినవారికి ఆశ్రయం ఇవ్వండి కానీ మతాన్ని బట్టి పౌరసత్వాన్ని ఇవ్వొద్దు అని కోరారు. ఐదేళు పెండింగ్లో ఉంచి, ఇప్పుడు ఎందుకు అమలు చేస్తున్నారో చెప్పాలి అని డిమాండ్ చేశారు. %చ్రో=, జూాూ% అంటే ముస్లింలను టార్గెట్ చేయడమే అని అన్నారు. వీటి వ్యతిరేకులు మళ్లీ వీధుల్లోకి రాక తప్పుదు అని ఒవైసీ పేర్కొన్నారు.

## కాజిపేట లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.



**హన్మకొండ జిల్లా /కాజిపేట్ /అక్షరం న్యూస్ :**

కాజీపేట చౌరస్తాలో 62వ, 63వ డివిజన్లో సంయుక్త కాజీపేట పోలీస్ స్టేషన్ నుండి సోమిడీ బొద్రాయి వరకు 60ఫీట్ల రోడ్డులు, డివైడర్ ద్వారా ఇరువైపులా లైటింగ్స్ తో, మరియు కాజీపేట నుండి సోమిడీ వరకు నూతనంగా వాటర్ పైప్లైన్ లకు, అభివృద్ధి కార్యక్రమాని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జక్కుల రమరవీందర్ యాదవ్, 62వ డివిజన్ కార్పొరేటర్, 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి శంకుస్థాపన చేసాడు.కాజీపేట అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికాడు.అనంతరం మాట్లాడుతూ ఇంతవరకు కాజీపేట అభివృద్ధికి నోచుకోలేదంటూ ఇప్పుడు మన కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక రంగాల్లో హనుమకొండ జిల్లా మరియు కాజీపేట పట్టణం అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని, కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని, వీలైనంత త్వరలో అనేక రంగాల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశాబు. కాజీపేట పట్టణాన్ని వీలైనంత త్వరలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి.విద్యాసాగర్, రావులబిసదానందం, రమణారెడ్డి, సుంచు.అశోక్, గుంటి.కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ మెరుగు.రాజయ్యయాదవ్, బంక.సంపత్, డాక్టర్ శ్రావణ్, అంకుష్, జయకర్, వీరస్వామి, ఇన్నారెడ్డి, ఎన్.వి రాజు, మేకల.ఉపేందర్, ఆరూరి.సాంబయ్య, సిరిల్ లారెన్స్, సుధాకర్, నీలక్క, రవికిరణ్, బైరబోయిన.రమేష్, దొంగల.కుమార్, బర్ల.రాజ్, గుర్రం అమర్నాథ్, బుర్ర.బాబు, ఆంజనేయులు, అశోక్, పాక.భాస్కర్, శివరాం, బోంద్యల్, కిరణ్, భరత్, శ్రీశైలం, రేవంత్, మధు, నవీన్, రమేష్, రంగు.సుధీర్, ప్రశాంత్ రెడ్డి, సురేష్, రవి, మహిళ నాయకురాలు, కాజీపేట ఆల్ వింగ్ ఆఫీసర్లు, రైల్వే పెన్షన్ అసోసియేషన్ సభ్యులు, కాజీపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, 62వ 63వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, తదితరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏ.ఎస్.పి ని ఢీ కొట్టిన సీ ఎం కాన్వాయ్

**గాయపడిన ఏఎస్పీ పరితోష్ పంకజ్ ని పరామర్శించిన ఐజి రంగనాథ్ ,ఎస్పీ రోహిత్ రాజ్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 11/ అక్షరం న్యూస్ : సీఎం పర్యటనలో ఏ.ఎస్.పి నీ కాన్వాయ్ ఢీ కొట్టిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి, మంత్రుల రాకతో పంకజ్ పారితోశ్ బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమాన్ వద్ద కాన్వాయ్కు రూట్ క్లియర్ చేసేందుకు పరిగెడుతుండగా ఓ కారు అనుకోకుండా ఏ.ఎస్.పి ని ఢీ కొనగా ఆయన కింద పడిపోయారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.ఏ.ఎస్.పి పారితోష్ పంకజ్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

# వైరా లయన్స్ క్లబ్‌లకు అవార్డుల పంట...

### ఉత్తమ క్లబ్బులుగా వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్...

**ఖమ్మం/వైరా మార్చి 11 (అక్షరంన్యూస్)**
ఉత్తమ సేవలకు గాను వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ లకు 20 సేవా అవార్డులు లభించాయి జూలై నుండి ఫిబ్రవరి వరకు వైరా లయన్స్ క్లబ్ 350 పైగా కార్యక్రమాలు గ్రేట్ విజన్ క్లబ్ 120 కి పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి రీజియన్ త్రీ లోనే నెంబర్ వన్ క్లబ్బులుగా నిలిచింది క్యాలెండర్ ఈవెంట్స్ డయాబెటిస్ ఎన్విరాన్మెంట్ హంగర్ రిలీఫ్ ఉచిత మెగా వైద్య శిబిరం హరితహారం కంటి చికిత్సలు మొక్కలు నాటడం పేదలకు ఆర్థిక సాయం విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సాయం రాయితీతో కుట్టు మిషన్లు విద్యార్థులకు లాప్టాప్ లు వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలతో పాటుగా ఉత్తమ క్లబ్లు గా వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ఉత్తమ అధ్యక్షులుగా పెనుగొండ ఉపేందర్ రావ్ వుంద్రు వరలక్ష్మి ఉత్తమ సెక్రటరీగా అబ్బూరి రమేష్ కొరకొప్పుల దివ్య ఉత్తమ కోశాధికారిగా చింతలపూడి వెంకటేశ్వరరావులు అందుకున్నారు. ఆదివారం నిమిషాంబిక కళ్యాణ మండపంలో జరిగిన లగడపాటి రీజియన్ మీట్ లో రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు రాజ్యలక్ష్మి చేతుల మీదుగా ఈ అవార్డులను అందించారు. అనంతరం రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ రీజియన్ లో ఉన్న క్లబ్బులన్నీ మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాయని మెంబర్షిప్ గ్రోత్ లో వైరా లయన్స్ క్లబ్ తల్లాడ క్లబ్ ఖమ్మం మెయిన్ క్లబ్ లు కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు 8 నెలల కాలంలో చేసిన కార్యక్రమాలకు గాను రీజియన్ లో ఉన్న క్లబ్బులకు సేవా కార్యక్రమాలకు అవార్డు అందించా మని తెలిపారు. రాబోయే నాలుగు నెలల పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లాలోని నెంబర్ వన్ స్థాయిలో ఉండాలని ఆయన క్లబ్ అధ్యక్షులకు సూచించారు పర్మినెంట్ ప్రాజెక్టులకు కృషి చేయాలని తెలిపారు. ఉత్తమ జోన్ చైర్మన్ లు గా డి పి సి రావు డాక్టర్ శ్రీధర్ గౌడ్ చలువాది నగేష్ లకు అవార్డు లను అందించారు వైరా లయన్స్



క్లబ్బులకు జిల్లాలో రీజియన్ 3 లో ఉన్న క్లబ్బులకు అవార్డులు రావడం పట్ల గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరి మధుసూదన్ రావు జిల్లాల క్లబ్బులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ రీజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు కొమ్మినేని శివప్రసాద్ కొమ్మినేని భారతి రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత వనమా విశ్వేశ్వరరావు నూకల శ్రీనివాసరావు ఏపూరి రాజారావు పులి కృష్ణార్జునరావ్ కొత్త వెంకటేశ్వరరావు రాయపూడి వెంకటేష్ నాళ్ళనాగేశ్వరరావు నాగమల్లేశ్వరి గద్దె నీరజ డాక్టర్ కాప చంద్రకళ తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ రాయి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

### - మండల ఇంచార్జ్ ఉప్పుల శ్రీనివాస్



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 11(అక్షరం న్యూస్ )**
బసంత్ నగర్ లో నిరుపేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు దాన్ని వినియోగించుకోవాలని కోరిన ఉప్పల శ్రీనివాస్ ఈ సందర్భంగా సోమవారం ఓదెల మండలంలోనిపొత్కపల్లి ప్రెస్ భవన్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆశయ ఫౌండేషన్ మండల ఇన్చార్జి ఉప్పల శ్రీనివాస్ మాట్లాడుతూ కీర్తిశేషులు పరికిపండ్ల సత్యనారాయణ సంస్మరణ శంకరా విజన్ ఉచిత కంటి ఆసుపత్రి నందు ఈనెల 15,16 తేదీలలో పేద ప్రజల సౌకర్యం కోసం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. హైదరాబాదులోని శంకర విజన్ కంటి ఆసుపత్రి నుండి ప్రముఖ వైద్యులు ఈ మెగా వైద్య శిబిరానికి వస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుండి ఎక్కువ సంఖ్యలో కంటి రోగులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన పేషెంట్లు అందరికీ ఉచితంగా హైదరాబాదులో ఆపరేషన్ కూడా చేయించబడుతుంది. ఈ సమాచారాన్ని మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.ఆలయ ఫౌండేషన్ ఓదెల మండల ఇంచార్జ్ ఉప్పుల శ్రీనివాస్ తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన మాజీ ఎమ్మెల్యే తో సహా పలువురికి నోటీసులు

**జ్యోతి నగర్ మార్చ్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసినందుకుగాను ఎన్ టి పి సిపోలీసులు కేసు నమోదు చేశారు.ఎన్టిపిసి లోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ వద్ద గత నెల 6న బిఆర్ఎస్ పార్టీమాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అయిన కుమ్మరి శ్రీనివాస్ ఈదునూరి శంకర్, ఈదునూరి పర్వతాలు, కృష్ణవేణి, పగడపల్లి నారాయణ, గఫార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చ వేణు, బుల్లెట్ శీను, జావిద్ పాష, భాషాంపల్లి శ్రీనివాస్, మూల విజయ రెడ్డి అయిత శివకుమార్ మరియు శ్రావణ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఎల్ దిష్టిబొమ్మ దహనం చేసిన విషయమై ఎన్ టి పి సి టౌన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మెరుగు లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు పై ఎన్ టి పి సి ఎస్ ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా సోమవారం ఎన్ టి పి సి . ఉదయ్ కిరణ్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కి మిగతా నిందితులు అందరికీ 41-ఏ సి ఆర్ పి ఎస నోటీసులు జారీ చేశామని ఎస్ఐ తెలిపారు

## వ్యక్తి నిండు ప్రాణాలు కాపాడిన కానిస్టేబుళ్లు

### వెంటనే స్పందించిన కానిస్టేబుళ్లను అభినందించిన సిఐ మహేందర్ రెడ్డి




**కొడకండ్ల, మార్చి11(అక్షరం న్యూస్):**
ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రోజున పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తా నందు రద్దీగా ఉన్న మధ్యాహ్నం 12 గం. సమయంలో ఇద్దరు వ్యక్తులు బండిపై వెల్లుచుండగా వెనుక కూర్చున్న వ్యక్తి కింద పడిపోగా ముందు డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి ఇది గమనించకుండ వెల్లిపోగా కింద పడిన వ్యక్తి బొమ్మెర గ్రామానికి చెందిన ఉప్పలయ్యకు తలకు గాయం అయి రక్తం ప్రవహిస్తుండడంతో చుట్టు పక్కల వున్న వ్యక్తులు ఎవరు పట్టించుకోక పోవడంతో అక్కడే డ్యూటీలో వున్న కొడకండ్ల పోలీస్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ రవీంద్ర చారి మరియు ఏఆర్ కానిస్టేబుల్ సదత్ అలీ ఇద్దరు కలిసి గాయపడిన వ్యక్తిని నీడకు తీసుకెల్లి కూర్చోబెట్టి108 కు ఫోన్ చేసి పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తున్న సమయంలో అప్పుడే అక్కడికి వచ్చిన పాలకుర్తి ఎస్సై కూడా సహకరించారు. సకాలంలో పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం చేయించడంతో గాయపడిన వ్యక్తి ప్రాణాపాయం నుండి బయట పడ్డారు.గాయపడిన వ్యక్తిని 5ని.లు ఆలస్యంగా తీసుకొచ్చిన వ్యక్తి నిండు ప్రాణాలు పోయేవని ఇప్పుడు వ్యక్తి ప్రాణాలు నిలకడగ వున్నవని డాక్టర్ తెలుపడంతో ఈ విషయం తెలిసి పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి,కొడకండ్ల ఎస్ హెచ్ఓ శ్రావణ్ నిండు ప్రాణాలు కాపాడిన సదరు కానిస్టేబుళ్లను అభినందించారు. అదేవిధంగా పాలకుర్తి,కొడకండ్ల మండల ప్రజలు మరియు తదితరులు అభినందించారు.

## 46వ డివిజన్లో బిజెపి ఆధ్వర్యంలో మోడీకా పరివార్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 11/అక్షరం న్యూస్:**
బీజేపీ ఆధ్వర్యంలో మోదీ క పరివార్ కార్యక్రమం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని 46 డివిజన్ కాకతీయ నగర్ లో సోమవారం నిర్వహించారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ పై ప్రతిపక్ష నాయకులు మోదీకి కుటుంబం లేదని చిల్లర మాటలు మాట్లాడటం మానుకోవాలని దేశ ప్రజలందరూ మోది కుటుంబమేనని దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు మోదీ వెంటే ఉన్నారని బీజేపీ నాయకులు ప్రజలు తెలిపారు.బీజేపీ అడ్డగుంటపల్లి జోన్ మండల అధ్యక్షులు అరిగెల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి రేణుక,నాయకులు కొమ్మ శ్రీనివాస్, బీజేపీ జనగామ మండల అధ్యక్షులు మామిడి సంపత్ , రామగుండం జోన్ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్,నాయకులు వడ్డేపల్లి సదానందం తోపాటు డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాను తనిఖీ చేసిన ఎం.పి.డి.ఓ. దివ్యదర్శన్ రావు.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 11, అక్షరం న్యూస్.**
తాగునీటి సమస్యలు తెలుసుకోవడానికి సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామంలో సుల్తానాబాద్ ఎం.పీ.పీ.బాలాజీ రావు తో కలిసి ఎం.పి.డి.ఓ. దివ్యదర్శన్ రావు సోమవారం రోజు గ్రామ వార్డులలో పర్యటించారు.వేసవి కాలంలో తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ సరిగా ఉందో లేదో అడిగి తెలుసు కున్నారు. ఎక్కడైతే నీరు రావడం లేదో వాళ్లకు నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శి కు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు కూడా తాగునీటిని వృధా చేయకుండా అవసరానికి మాత్రమే వాడుకోవాలని బిందెలు నిండిన తర్వాత నల్ల బంద్ చేయాలని సూచించారు.



## సింగరేణి సంస్థ ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ పై,ఇవ్వవలసిన నోటిఫికేషన్ పై సమీక్షించిన సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్,ఐఆర్ఎస్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 11/అక్షరం న్యూస్:**
సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ సోమవారం సాయంత్రం సింగరేణి ప్రధాన కార్యాలయ సి%డ%ఎండి ఛాంబర్ లో గత నెలలో సింగరేణి సంస్థలో మొత్తం 321 పోస్టుల ను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో భర్తీ చేయుటకు మొదటి విడతగా 272 పోస్టుల భర్తీకి తేదీ: 22.02. 2024 నాడు ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 01/2024 నోటిఫికేషన్,సింగరేణి బొగ్గు గనుల సంస్థ లో ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 173 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు విడుదల చేసిన నోటిఫి కేషన్ లపై సింగరేణి డైరక్టర్ పా అండ్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్, డైరక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పి అండ్ పి) జి.వేంకటేశ్వర రెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య లతో చర్చించారు.

ఈ సంధర్భముగా సింగరేణి సంస్థ నందు ఇవ్వవలసిన 279 పోస్టులను ప్రత్యక్ష నియామకాల (ఎక్స్టార్నల్) ద్వారా,1073 పోస్టులను అంతర్గత పోస్టుల(ఇంటర్నల్) నోటిఫికేషన్ పై ఆయా విభాగాల వారీగా సంబంధిత అధికారులతో వివరముగా చర్చించి త్వరితగతిన నోటిఫికేషన్ విడుదల చేయవలసినది గా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ తో పాటు లపై సింగరేణి డైరక్టర్ పా అండ్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్, డైరక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పి అండ్ పి) జి.వేంకటేశ్వర రెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు, జిఎం(ఎంఎస్) టి.సురేశ్ బాబు,రిక్రూట్ మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఎన్టిపిసి వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా బాబర్ సలీం పాషా

### సెక్రటరీలుగా గోపాలరావు కృష్ణయ్య పెనుగొండ శ్రీనివాస్






**జ్యోతి నగర్ మార్చి 11**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఇండియా ఎన్టిపిసి వర్కర్స్ ఫెడరేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ సెక్రటరీ జనరల్ ఐఎన్టియుసి జాతీయ ద్వైపాక్షిక కమిటీ సభ్యులు బాబర్ సలీం పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మహారాష్ట్రలోని మౌద ఎన్ టి పి సి లో జరిగిన ఆరవ ఆలిండియా ఎన్టిపిసి వర్కర్స్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డిని గౌరవాధ్యక్షులుగా నియమించారు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న బాబర్ సలీం భాషను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా తాల్చర్ కానీ ఆకు చెందిన ఎస్ఎన్ సాహూ ప్రధాన కార్యదర్శిగా కోర్బాకు చెందిన చంద్రవంశీని ఎన్నుకోగా అడిషనల్ జనరల్ సెక్రెటరీగా ధర్మేంద్ర ప్రధాన్ నియమితులయ్యారు ఉపాధ్యక్షులుగా ఎన్టిపిసి రామగుండం చెందిన బండారి కనకయ్య కందుల స్వామి ఆరేపల్లి రాజేశ్వర్ వెంకటస్వామి ఎన్నికగా నూతనంగా సెక్రటరీలుగా సందినేని గోపాలరావు వేముల కృష్ణయ్య పెనుగొండ శ్రీనివాస్ ఎన్నికయ్యారు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకట్రెడ్డి భాస్కర్ యాదవ్ నియమితులయ్యారు రెండు రోజులపాటు జరిగే ఈ కన్వెన్షన్ లో ఎన్టిపిసి జాతీయస్థాయిలో ఒక ఉద్యోగుల సమస్యలపై చర్చించనున్నారు

## మర్యాద పూర్వకంగా సి.ఐ సుబ్బారెడ్డిను కలిసిన కాంగ్రెస్ నాయకులు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 11, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ కు నూతనంగా బదిలీపై వచ్చిన సీ.ఐ సుబ్బారెడ్డి ను ఆరో వార్డు కౌన్సిలర్ వర ప్రదీప్
మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు.కౌన్సిలర్ వర ప్రదీప్ తో పాటు సుల్తానాబాద్ పట్టణ ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాతరి దేవేందర్ కుమార్, కాంగ్రెస్ యువ నాయకులు న్యాతరి శంకర్, న్యాతరి మహేందర్, తదితరులు సి .ఐ.సుబ్బారెడ్డి కు అభినందనలు తెలిపారు.

## మహిళాభివృద్ధికి సింగరేణి కృషి

### జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జి.దేవేందర్.





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 11/అక్షరం న్యూస్:**
మార్చి 08,2024 జనాభాలో సగమై ఉన్న మహిళలకు తగిన ప్రాధాన్యతనిస్తే దేశం మరింతగా అభివృద్ధి చెందుతుందని, సింగరేణి కాలరీస్ కంపెనీ మహిళల ఆర్థికాభివృద్ధికి,సాంఘిక అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జి.దేవేందర్ పేర్కొన్నారు.
హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుక లో ఆయన ప్రసంగించారు.సింగరేణిలో మహిళల ఆర్థిక స్వావలంభన కోసం సింగరేణి సేవాసమితి ద్వారా గత 20 సంవత్సరాలుగా అనేక వృత్తి శిక్షణలను ఉచితంగా అందించామని,దాదాపు 15 వేల మంది ఈ శిక్షణ లు పొందారని,అనేకమంది స్వయం ఉపాధి బాట పట్టారన్నారు. పోలీసు రిక్రూట్మెంట్ లో కూడా మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో సింగరేణి ప్రాంతం నుంచి అనేకమంది పోలీసు ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాలో ఘనంగా నిర్వహిస్తున్నామని వివరించారు.సింగరేణి నిర్వహించే ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సాధించారని వివరించారు.అడిషనల్ జనరల్ మేనేజర్ ఎన్.వి.రాజశేఖర్ రావు మహిళా దినోత్సవ ప్రాధాన్యత గురించి,సింగరేణిలో మహిళల అభ్యున్నతికి తీసుకున్న చర్యలు గురించి వివరించారు.సింగరేణి ఉద్యోగి ప్రజాకవి జయరాజ్ ఈ సందర్భంగా మహిళా శక్తి పై పాటలతో ఉత్తేజ పూరితంగావివరించారు. శ్రీమతి షర్మిల మోజెస్, శ్రీమతి లక్ష్మీ ప్రియ సమాజాభివృద్ధిలో మహిళలపాత్ర పై ప్రసంగించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ లో పనిచేస్తున్న మహిళలకు వివిధ క్రీడా, సాంస్కృతిక విభాగాలలో పోటీలు నిర్వహించగా సేవ నాయకురాలు శ్రీమతి స్వరూప దేవేందర్ ఈ సందర్భం గా బహుమతులు అందజేశారు.అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించడం జరిగింది.

## నేడు ప్రధానమంత్రి మోడీచే కార్గో టర్మినల్ ప్రారంభం




**.జ్యోతి నగర్ మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టులో రైల్వేకు సంబంధించిన గతి శక్తి మోడల్ కార్గో టర్మినల్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు, మంగళవారం ఉదయం 8:30 గంటలకు ఢిల్లీ నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు, రైల్వే మార్గం ద్వారా సరుకుల రవాణా కోసం అధునాతన సాంకేతిక విధానాలతో చేస్తున్న గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టర్మినల్ను ఎన్ టి పి సి తెలంగాణ ప్రాజెక్టులో ఏర్పాటు చేశారు. దీనిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే వర్చువల్ గా ప్రారంభించే కార్యక్రమాన్ని ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా తెలంగాణ ప్రాజెక్ట్ ఆవరణలో ఏర్పాటు చేశారు

## సిరిసిల్ల పట్టణం పదవ వార్డులో వందశాతం ఇంటి పన్ను వసూలు

### -పదవ వార్డు కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ వెల్లడి

**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చి 11 (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని సిరిసిల్లలో 39 వార్డులలో కంటే ముందుగా ఇంటి పన్ను వందశాతం వసూలు చేశామని స్థానిక పదో వార్డు చిన్న బోనాల బిజెపి కౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్ అన్నారు. ఇందుకు సహకరించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే కేటీఆర్ కు మున్సిపల్ అధికారులకు తెలియజేయునది ఏమనగా మా పదవ వార్డులో కొంత భాగం సిసి రోడ్డు వేయాల్సి ఉందని దానితో పాటు వేసవి కాలం లో మంచినీటి సమస్య, డ్రైనేజ్ సమస్య, స్ట్రీట్ లైట్లు మొదలగు చిన్న చిన్న పనులు ఉన్నాయని కావున మా వార్డ్ అభివృద్ధి కొరకు తగినన్ని నిధులు కేటాయించాలని అన్నారు. మా వార్డు ప్రజలు వందశాతం పన్ను చెల్లించినందుకు వారి సమస్యలు తీర్చే బాధ్యత ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఉంటుందని కావున వారి యొక్క మౌలిక వసతులు తీర్చవలసిన అవసరం ప్రభుత్వం పైన ఉందని మా వార్డు అభివృద్ధికి కావాల్సిన నిధులు కేటాయించి మా వార్డు యొక్క సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



# మగ్గం శిక్షణ లో ఉత్తీర్ణత సాధించిన 35 మహిళలు.



నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/మార్చి (అక్షరం న్యూస్)

శ్రీ శక్తి భవనం లో సోమవారం మండల మహిళా సమాఖ్య తెలకపల్లి ఆధ్వర్యంలో ఎస్ బి ఐ ఆర్సెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తెలకపల్లి మండలంలో ఉపాధి హామీ పథకంలో వందరోజులు పూర్తిచేసిన కుటుంబాలలో వారి పిల్లలకు 18 సంవత్సరాలు పైబడిన వారు 18 మందికి మిగిలిన 17 మందికి కలుపుకొని 35 మందికి 2024. ఫిబ్రవరి 5 తారీకు నుంచి 2024 మార్చి 5 తారీకు వరకు మగ్గంపై శిక్షణ ఇప్పించడం జరిగింది. శిక్షణానంతరం ఉచిత భోజన వసతి మరియు వస్త్ర చిత్ర కళా వుద్యమి ఎంబ్రాయిడరీ మరియు ఫ్యాబ్రిక్ పెయింటింగ్ మగ్గం శిక్షణ మగ్గం కిట్టు ఇవ్వటం జరిగింది ఈ శిక్షణలో భాగంగా 30 రోజులు శిక్షణా తీసుకొని మార్చి 5న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లో ఎస్బిఐ ఆర్ శెట్టి ఆఫీస్ యందు పరీక్ష నిర్వహించడం జరిగింది. పరీక్షలో అందరూ 35 మంది ఉత్తీర్ణత సాధించారు డిఆర్డిఓ చిన్న ఓబులేషు సార్ వచ్చి ఈ శిక్షణ పూర్తిగా నేర్చుకొని వారి సంకల్పబలంతో ఇట్టి కార్యక్రమాన్ని ఇష్టంతో నైపుణ్యం ద్వారా సమాజంలో ఒడిదుడుకులను తట్టుకొని నిలబడినప్పుడే ఎదగగలుగుతారు నైపుణ్యం ద్వారా ముందుకు సాగిపోవాలని దృఢ సంకల్పంతో అభివృద్ధి చెందుతారు ఇట్టి కార్యక్రమాన్ని ప్రాక్టీస్ ద్వారానే ఎక్కువగా నైపుణ్యం అభివృద్ధి చెంద గలుగుతుంది పేద ప్రజలు పేదరికాన్ని నుంచి ఎలా బయటపడాలని . ఇటువంటి కార్యక్రమాన్ని పూర్తిగా నేర్చుకుని జీవనోపాధి పెట్టుకొని ఆర్థిక సహాయం బ్యాంకు ద్వారా గాని మన మండల సమాఖ్య సామాజిక పెట్టుబడి నిధి ద్వారా గాని శ్రీనిధి నుంచి కానీ రుణాలు తీసుకొని అభివృద్ధి చెందాలన్నారు మరియు మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయబడుతుంది ఇట్టి శిక్షణ పొందిన వారు ఖచ్చితంగా ఇంటి దగ్గర గాని షాప్స్ ద్వారా గాని అభివృద్ధి చెందాలని తెలిపారు సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోలల్ పార్టిసిపేషన్. పై అవగాహన కల్పించడం జరిగింది ప్రజలను ఓటు వేయుట కోసం అధిక శాతం పెంచుకోవాలని తెలిపారు రాబోయే ఎలక్షన్లలో ఓటు శాతం అధిగమించాలని మరియు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది గౌరవ డిఆర్డిఓ సార్ తెలిపారు . ఇట్టి విషయంపై అవగాహన కల్పించడం జరిగింది .మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా యందు మన తెలకపల్లి మండలంలో శిక్షణ ఇప్పించినందుకు అందరికీ ధన్యవాదాలు మరియు ఈ శిక్షణ అనంతరం వారిని మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయబడుతుంది ఎస్బిఐ బ్యాంకు ద్వారా రుణాలు కూడా ఈ సర్టిఫికెట్ యందు పొందవచ్చును మరియు ఈ 35 మంది కే స్టడీలు జీవిత చరిత్ర లు కావాలని తెలిపారు మరియు డిఆర్డిఓ గారి సహకారం ఉంటే ఇటువంటి ట్రైనింగ్ లను జిల్లాలో నిర్వహిస్తామని తెలిపారు . అనంతరం సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ లక్ష్మీనారాయణ ఏపీ డి శ్రీనివాసులు ఎంపీడీవో కృష్ణయ్య డిపిఎం సుధాకర్ ఏపిఎం నిరంజన్ ఏపీవో మల్లేష్ శిక్షణ ఇచ్చిన వారు చంద్రశేఖర్ .ఫరీదాతుల్. సీసీలు నరసింహ సుజాత నిరంజన్ సుకునయ్య వివో ఏలు మల్లేష్ సుధ విజయ ఉమా ఫర్హాత్ గిరిజ . అకౌంటెంట్ శ్వేత శిక్షణ పొందిన వారు. శివలక్ష్మి నీలమ్మ. గాయత్రి. మహేశ్వరి .సునీత. స్వప్న .జంగమ్మ. అలివేల. శ్రీలత .ఎల్లమ్మ . పాల్గొన్నారు

# డ్రైనేజీ పైపులైన్ కోసం తవ్విన రోడ్లకు ప్యాచ్‌వర్క్‌లు మరిచిన అధికారులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 11/ అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో బాబుల్ రెడ్డి నగర్ లో గత సంవత్సరంలో డ్రైనేజీ పైపు లైన్ గురించి రోడ్డు ను తవ్వి ప్యాచ్‌వర్క్‌లను మరిచారు. దీంతో స్థానికులకు, ప్రయాణికులు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తరచూ ప్రమాదలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. ఈ సమస్యకు సంబందించిన్న అధికారులు తెలియచేసినప్పటికీ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రజా ప్రతినిథులు చోరవ తీసుకోని సమస్య పరిష్కారం చేయాలని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు రమేష్ రేడ్డి, స్థానికులు శంకర్, మల్లేష్, శేఖర్, మధు,అంజి లు ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు.

# జలమండలి అధికారులతో తాగునీటిపై సమీక్షా సమావేశం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 11/ అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ హెచ్ఎండబ్ల్యూఎస్, మున్సిపల్ అధికారులతో తాగునీటి సమస్య పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎక్కడ త్రాగునీటికి ఇబ్బంది రాకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్విరామంగా త్రాగునీటి సరఫరా చేయాలని సూచించారు. రాబోయే వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చొరవ చూపుతున్నట్లు వివరించారు. అధికారులు సైతం ఈ మేరకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు కమీషనర్ ప్రదీప్ కుమార్, డిఈ దివ్య జ్యోతి, ఏఈ సాయి మౌనిక, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు జీఎం రవీందర్ రెడ్డి, డిజీఎం నారాయణ, మేనేజర్ స్ఫూర్తి రెడ్డి, కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్, సర్వీస్ పర్సన్స్ ప్రకటించడం హర్షణీయం

## – టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ మార్చి -11(అక్షరం న్యూస్):

పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ ను నియమిస్తామని ఉద్యోగులు, ఉపాధ్యాయులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల టి పి టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల హర్షం ప్రకటించింది.జిల్లా కేంద్రం లోని శివనగర్ పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడిన టి పి టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దోర్నాల భూపాల్ రెడ్డి, దుమాల రమానాథ్ రెడ్డి లు మాట్లాడుతూ 2016 తర్వాత ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో సీఎం సమావేశం నిర్వహించడం ఇదే మొదటి సారి అని అన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యల పట్ల సానుకూల దృక్పథం ప్రదర్శించడం సంతోషం అన్నారు..

టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రతిపాదించిన సమస్యల పరిష్కారానికి హైపవర్ కమిటీ వేయాలని అలాగే విద్యా కమిషన్ నియమించాలని, పాఠశాలల్లో స్కావేంజర్లు , సర్వీస్ పర్సన్లను నియమించాలని, అన్ని జిల్లాలకు పర్యవేక్షణ పోస్టులైన డీఈఓ , డివై ఈవో, ఏంఈవో పోస్టులు సరిపడా మంజూరు చేసి నింపాలని, అన్ని గురుకులాల్లో ఏకరూప పాలన నిర్వహించాలని, టీచర్లకు సంబంధించి బదిలీ అయి రిలీవ్ కానీ వారిని ఎప్రిల్ 23 న విడుదల చేయాలని, సి పి ఎస్ రద్దు చేయాలని, 2004 ముందే నియామక ప్రక్రియ పూర్తి అయి ఆ తర్వాత నియామకం అయిన వారికి కేంద్ర ప్రభుత్వ మెమో 57/5 ను అమలు చేయాలని, కోర్టు తీర్పు ప్రకారం డీఎస్సీ 2008 బీఈడీ అభ్యర్థులకు నియామకాలు చేపట్టాలని, 317 జి ఓ బాధితులకు స్థానికత ఆధారంగా బదిలీలు చేయాలని, అకారణంగా నిలిపి వేసిన 13జిల్లాల స్పౌజ్ లకు బదిలీ ఉత్తర్వులు ఇవ్వాలని, సమగ్ర శిక్షా, కేజీబివీ, యూ ఆర్ ఎస్ ఉపాధ్యాయులకు కనీస వేతనం చెల్లించాలని, ఎయిడెడ్, కేజిబివి, మోడల్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వారికి వేతనాలు నెల మొదటి తేదీన చెల్లించాలని, ఐటీడీఏ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, ఎయిడెడ్ స్కూళ్లను స్వాధీనం చేసుకోవాలని, స్పెషల్ టీచర్స్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ఆంక్షలు లేకుండా ఉన్నత చదువులకు అవకాశం ఇవ్వాలని, పి ఆర్సి కాలపరిమితి విధించి జూన్ 2 లోగా ప్రకటించాలని, పెండింగ్ బిల్లులు అన్నింటినీ




మార్చి 31 లోగా విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న 4 డిఎ లు ప్రకటించాలని, ఆర్థిక భారం లేకుండా హెల్త్ కార్డ్స్ అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి 2008 డీఎస్సీ బిఈడి అభ్యర్థుల ఉద్యోగాలపై, సి పి ఎస్, డి.ఏ లపై తదితర సమస్యలపై ఈనెల 12 న జరిగే క్యాబినెట్ లో నిర్ణయం తీసుకుంటామని, జి.ఒ 317 సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీనే ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి నిర్ణయాలు చేస్తుందని. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించుకుందామని భరోసా ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సిఎం ఇచ్చిన హామీలని సకాలం లో నెరవేర్చాలని,అలాగే రాష్ట్ర కమిటీ సూచించిన సమస్యల పరిష్కరమునకై తగు ప్రణాళిక చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దోర్నాల భూపాల్ రెడ్డి,దుమాల రమానాథ రెడ్డి లతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవరావు, మల్లారపు పురుషోత్తం,సత్తు రవీందర్ టాప్ బాధ్యులు పాల్గొన్నారు.

# నేడు హిందూ సమాజం జాగృతి ఆధ్వర్యంలో ధర్నా

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 11/ అక్షరం న్యూస్ :

అత్తాపూర్ హైదర్ గూడ శ్రీ దుర్గామాత ఆలయ సేవ సమితి ఆధ్వర్యంలో దేవాలయం పరిరక్షణ, హిందూ సమాజం జాగృతి, ధర్నా, ధర్మ జాగరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ సేవా సమితి కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకి అతితంగా, వివిధ పార్టీల నాయకులు, ప్రతి ఒక్కరూ తప్పకుండా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి వారు హాజరు కానున్నన్నారు. దేవాలయంలో ప్రతి ఒక్కరికీ మధ్యాహ్న బోజనము ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# జీవో 60 ప్రకారం వేతనాల పెంపుకై సమ్మెకు దిగిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కార్మికులు.

**కార్మికుల వేతనాల్లో అవినీతికి పాల్పడుతున్న**
**ఎస్ ఎస్ సి ఏజెన్సీని తక్షణమే రద్దు చేయాలి.**
**వేతనాలు పెంచే వరకు సమ్మె ఆగదు.పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి.**
**సమ్మెను అడ్డుకున్న పోలీసులు ససేమీరా అంటూ**
**ఉధృతంగా కార్మికుల సమ్మె.**
**దిగొచ్చిన ఆసుపత్రి సూపరిండెంట్ అవినీతిపై విచారణ కమిటీ వేసి చర్యలు తీసుకుంటామని హామీ.**




నాగర్ కర్నూల్ మార్చి 11(అక్షరం న్యూస్)

నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గత ఏడు సంవత్సరాలుగా వెట్టిచాకి గురవుతున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులు జీవో నెంబర్ 60 ప్రకారం కొత్త వేతనాలు తక్షణమే అమలు చేయాలని, కార్మికుల జీతాల చెల్లింపులో భారీ అక్రమాలకు అవినీతికి పాల్పడుతున్న ప్రస్తుత ఎస్ ఎస్ సి ఏజెన్సీ నీ బ్లాక్ లిస్టులో పెట్టి రద్దు చేయాలని,ఆకలి గోస తీర్చాలని సోమవారం ఉదయం ఏడు గంటల నుండే విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగారు. వైద్యశాఖ అధికారులు పోలీసులతో కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తే కార్మికుల బగ్గుమని సమ్మెను ఉధృతంగా కొనసాగించారు. దీనితో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రఘు దిగివచ్చి కార్మికులతో చర్చలు జరిపి ఎస్ ఎస్ సి ఏజెన్సీ అక్రమాలపై విచారణకు కమిటీని నియమించి వారం లోపట చర్యలు తీసుకుంటామని, టెండర్లపై కూడా పై అధికారులతో చర్చించి సత్వరమే పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు తాత్కాలికంగా సమ్మెను విరమించి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:- కార్మికుల వేతనాల పెంపుపై, ఎస్ ఎస్ సి ఏజెన్సీ కాంట్రాక్టర్ అవినీతిపై ఇప్పటికే అనేక దఫాలుగా కార్మికుల శాంతియుతంగా ఆందోళనలు నిరసనలు చేసి, అధికారులకు ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు అందజేసిన సమస్య పరిష్కారం కావడంలేదని నిమ్మకు నీరెత్తినట్లు అవినీతి కాంట్రాక్టర్ కే వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మూడు సంవత్సరాలకే మారాల్సిన ఏజెన్సీ టెండర్ 2017 నుండి నేటి వరకు దాదాపు ఏడు సంవత్సరాలుగా ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ టెండర్లకు గ్రహణం పట్టిందని దీని మూలంగా ఆసుపత్రి కార్మికులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2017 లో ఏరియా 100 పడకల ఆసుపత్రిగా ఉన్న నాగర్ కర్నూల్ ఆస్పత్రి దప దఫాలుగా జిల్లా ఆస్పత్రి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిగా 3036 పడకలకు విస్తరించిందని కానీ పాత వంద పడకల సామర్థ్యానికి అనుగుణంగా తీసుకున్న 35 మంది కార్మికులే నేటికీ అదనపు పనిపారంతో అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. ఇదెక్కటి న్యాయమని ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రం కార్మికుల సంక్షేమం నీటి మీద రాతలుగా మారాయని అన్నారు. దగుల్బాజీ కాంట్రాక్టర్లు స్వార్థ స్వలాభం కోసం ఒకరిపై ఒకరు కోర్టులో పిటిషన్లు వేసి కార్మికులకు తీరని నిర్ణయం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుత ఎస్ఎస్సి ఏజెన్సీ అప్పటి పాత జీవో నెంబర్ 68 ప్రకారం 10200 వేతనం చెల్లించాలని కానీ ఏడు సంవత్సరాలుగా 7600 రూపాయల వేతనం మాత్రమే అందిస్తూ ఒక్కో కార్మికులపై నెలకు దాదాపు 3,000 పైగా బహిరంగంగా అవినీతి పాల్పడుతున్నారని చర్యలు తీసుకోవాలని కార్మికులు గగ్గోలు పెట్టిన కాంట్రాక్టర్ పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కనుక తక్షణమే అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి ఎస్ఎస్సి ఏజెన్సీ బ్లాక్ లిస్ట్ లో పెట్టి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెను తాత్కాలికంగా వారం రోజుల పాటు వాయిదా వేసిన సమస్య చేయకపోతే సమ్మె తప్పదని ఈ సమ్మెకు కార్మికులది బాధ్యత కాదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ జిల్లా నాయకులు బాల పీరు, శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ.మధు గౌడ్, ఆస్పత్రి కార్మికులు బాల కిష్టమ్మ, రంజాన్ బి,బాలమణీ,రాధ,అజ్మీర, గౌరమ్మ మహేశ్వరి,మనెమ్మ,సంతోషమ్మ, నాగమణి, మహేశ్వరి, అలివేల బురాన్ బి,మనెమ్మ,రేణుక,జ్యోతి, బాలకృష్ణ,యాదగిరి,రాజు, పెద్ద నిరంజన్,జమీర్,వెంకటేష్,రఘు,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తమ ఆలోచనలను ఆచరణలో పెట్టే స్థాయికి ఎదగాలి : డాక్టర్ అనితారెడ్డి



హన్మకొండ జిల్లా /సుబే దారి /అక్షరం న్యూస్ :

మహిళలు తమ ఆలోచనలను ఆచరణలో పెట్టి ప్రశ్నించే స్థాయికి ఎదగాలని ది. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ ఛైర్మన్ , అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ కరుకాల అనితా రెడ్డి అన్నారు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పురస్కరించుకుని , సుబేదారి లోని వనం మహిళా సొసైటీ ,ఆద్వర్యంలో సిస్టర్ నిర్మల అద్యక్షతన నిర్వహించారు 200 మంది మహిళలు పాల్గొన్నారు, అశుంతనిలయం హల్ లో నిర్వహించారు ముఖ్య అతిధిగా డాక్టర్ అనితా రెడ్డి, విశిష్ట అతిధిగా ఫెర్టి9 సంతాన సాఫల్యత కేంద్రం ప్రతినిధి డాక్టర్ అనుష పాల్గొన్నారు.మహిళలకు ఆర్థిక ఎదుగుదల సమాజ కుటుంబ సహకారం లభించిన నాడే మహిళల దినోత్సవాలకు సార్థకత చేకూరుతుందని,మహిళలు తమ ఆలోచనలను ధైర్యంగా ఆచరణలో పెట్టే ఆర్థికంగా ఎదగాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.డాక్టర్ అనుష మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.40 సంవత్సరాలపైపడిన మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.అనంతరం ఫెర్టి9 ఆసుపత్రి ద్వారా ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, డాక్టర్ అనుష,సిస్టర్ నిర్మల, ఎర్ర శ్రీకాంత్, సంతోష్,డాక్టర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు, తను అడుగగానే ఉచిత వైద్య శిబిరము నిర్వహించిన ఫెర్టి9 ఆసుపత్రి వైద్య బ్రుందాన్ని డాక్టర్ అనితా రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు.

# 180 కోట్ల రూపాయల వ్యయంతో రామాలయం అభివృద్ధి

## అత్యున్నత స్థాయి సమావేశంలో నిర్ణయం

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 11/ అక్షరం న్యూస్ : భద్రాచలం దేవాలయం ను 180 కోట్ల రూపాయల వ్యయం తో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూచనప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. భద్రాచలంలో ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన అత్యున్న స్థాయి మీటింగ్లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది అయితే 180 కోట్ల దేవాలయం అభివృద్ధి ప్లాన్ తయారవగా అందులో 41 కోట్ల రూపాయలు దేవాలయం చుట్టూ ఉన్న 80 ఇల్లు తొలగించినట్లయితే వారికి నష్టపరిహారంగా చెల్లించాల్సి ఉంటుందని మీటింగ్ అభిప్రాయపడ్డది.అయితే దేవాలయం చుట్టూ ఉన్న ఇల్లు తొలగింపు కార్యక్రమానికి ఆయా ఇంటి యజమానులతో మాట్లాడటానికి ఒక కమిటీని కుడా ఏర్పాటు చేయనట్లు తెలిసింది.ఆ ఇంటి యజమానులు తో ఈ కమిటీ సభ్యులు మాట్లాడి నష్ట పరిహారంతో పాటు వారికి భద్రాచలంలోనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా అందించడానికి అవసరమైన స్థలాల ఎంపిక కూడా ఈ కమిటీ ద్వారా చేపట్టనున్నట్లు తెలిసింది.ఏది ఏమైనా ఈ వ్యవహారం అంతా పూర్తి అయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దేవాలయ అభివృద్ధిపై స్పష్టమైన ప్రకటన చేసే ఆలోచన ఉన్నట్లు తెలుస్తుంది. దేవాలయం అభివృద్ధిపై జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పలువురు మంత్రులు దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నట్లు తెలిసింది.



# గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి
- మండల అధ్యక్షులు బుడిగే అంజయ్య గౌడ్

కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 11 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని నియోజకవర్గ ప్రజాభవన్ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పంచాయితీ సిబ్బంది తమకు గత 6,7నెలల పెండింగ్ బకాయిల వేతనాలను చెల్లించాలని,వేతనం రాక పస్తులతో విదులు నిర్వహిస్తున్న కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మెనిఫేస్టోలో ప్రకటించిన హామీ ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందినీ పర్మినెంట్ చేయాలని, పంచాయితీ సిబ్బందికీ కనీస వేతనాలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందుబాటులో లేని కారణంగా కార్యాలయ ఇంచార్జికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు బుడిగె అంజయ్య గౌడ్, పప్పు శ్రీనివాస్, కనకం రమేష్, దుర్గం శంకర్, కంటె రవికిషోర్ తో పాటు వివిధ గ్రామాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# బీజేఎంసీ ఇందిరమ్మ ఇళ్లల్లో అధిక పన్నులు వసూలుపై కమిషనర్‌కు వినతి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 11/ అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ వార్డులో జేఎన్ ఎన్‌యూఆర్ ఎం ఫేస్ 1 ఇందిరమ్మ ఇళ్లలో నివసిస్తున్న పేదలకు పన్నుల రూపంలో పెద్ద మొత్తంలో సేకరిస్తున్నారని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు కమిషనర్‌ను కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక ట్యాక్సులు వసూలు చేస్తున్న కారణంగా స్థానిక కార్పొరేటర్ కు విన్నవించాలంటే అందుబాటులో లేని కారణంగా మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఉచితంగా పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇళ్లకు ట్యాక్స్‌లు కట్టమనడం సరైన పద్ధతి కాదన్నారు. అదేవిధంగా పేదలు టాక్సు కట్టలేని పరిస్థితుల్లో జీవనం వెల్లదీస్తున్నారని వివరించారు. నిత్యం కూలీ పనులు చేసుకొని పూట గడిపే నిరుపేదలను ట్యాక్స్‌లు కట్టడం సరైన పద్ధతి కాదన్నారు. భవిష్యత్తులో కూడా వారికి టాక్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కమిషనర్ కు వినతి పత్రంలో కోరినట్లు వివరించారు. ఈ మేరకు కమిషనర్ ఆర్థిక సంవత్సరం మార్చి తర్వాత దీనికి సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసి ట్యాక్స్ నుంచి మిన హాయింపు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ నాయకులు హరీష్ గౌడ్, రాంప్రసాద్ కాలనీవాసులు వెంకటేశ్వర్లు, రమేష్, ఎల్లయ్య, వెంకటేష్, సతీష్ పాల్గొన్నారు.



## ఎన్టీఆర్‌కు "భారత రత్న" ప్రకటించాలి..

**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఎంపీ నామ నాగేశ్వరరావు లేఖ...**



ఖమ్మం /తల్లాడ మార్చి 11 (అక్షరంన్యూస్)

భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డును దివంగత ప్రముఖ

సినీ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు ప్రకటించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని కోరారు. ఈ మేరకు ఎంపీ నామ మోడీకి ప్రత్యేకించి లేఖ రాశారు. ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డ్ ప్రధానం చేయడమే మనం ఆయనకు అర్పించే సముచితమైన నివాళి అని అన్నారు. ఆయనకు భారత రత్న అవార్డ్ రావాలన్నది దేశ ప్రజల కోరిక అని, హృదయ పూర్వక భావన అని పేర్కొన్నారు. భారతీయ సినిమా రంగం తో పాటు మన దేశంలోని సామాజిక-రాజకీయ రంగాలలో విశిష్ట సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి అయిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్ ) పేరును భారతరత్న అవార్డుకు సిఫార్సు చేయాలని

ఈ లేఖ ద్వారా ప్రతిపాదిస్తున్నానని నామ పేర్కొన్నారు. 15" లోక్‌సభలో పార్లమెంట్ హౌస్‌లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపనలో తానే ప్రత్యేక చొరవ తీసుకున్నానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పెద్దఎత్తున నాయకులు హాజరయ్యారని తెలిపారు. బహుముఖ నటుడిగా, చైతన్యవంతమైన రాజకీయ నేతగా ఎన్టీఆర్ చరిత్ర అసమానమైనదన్నారు.. వెండితెరపై అతని ప్రభావం లక్షలాది మంది భారతీయులకు తరతరాలుగా ఆనందాన్ని, స్ఫూర్తిని అందించిందని తెలిపారు. తన సినీ విజయాలతో ఎన్టీఆర్ రాజకీయాల్లోకి ప్రవేశ%శీ%చి, తన డైనమిక్ రాజకీయలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గణనీయమైన మార్పును తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఆయన దార్శనిక నాయకత్వం , ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో సామాజిక చైతన్యంపై చిరస్థాయిగా ముద్ర వేశారన్నారు. అందుకే భారతరత్నకు ఆయన పేరును సిఫారసు చేయడానికి అర్హుడని అన్నారు.

ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ అంకితభావంతో సామాజిక న్యాయం కోసం పాటుపడ్డారని, సాధికారతలో మహిళల హక్కులు, ప్రజాస్వామ్య సూత్రాల పట్ల తిరుగులేని నిబద్ధత, సమాజం, దేశం పట్ల ఆయన చేసిన సేవలకు, నిబద్ధతకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమేనని అన్నారు.

ఎన్టీఆర్‌కి ఈ ప్రతిష్ఠాత్మకమైన గౌరవాన్ని అందించడం ద్వారా, ప్రజా జీవితంలోని అన్ని రంగాలలో శ్రేష్ఠతను, నాయకత్వాన్ని గుర్తించాలనే మా నిబద్ధతను పునరుద్ఘాటించడమే కాకుండా ఆయనకు నివాళుల ర్పిస్తున్నామని చెప్పారు. ప్రత్యేక చొరవ తీసుకుని, పార్లమెంటు ద్వారా ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డును ప్రదానం చేయడం ద్వారా మన దేశానికి ఆయన చేసిన అమూల్యమైన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## మద్యం అమ్మకాలపై అదనంగా వసూలు చేస్తున్న వ్యాట్ టాక్స్‌ను నిలుపుదల చేయాలి..

- **వైరా ఐఎంఎల్ డిపో ఎదుట రెండో రోజునిరసన వ్యక్తం చేసిన మద్యం షాపుల నిర్వాహకులు..**



ఖమ్మం/ వైరా మార్చి 11 (అక్షరంన్యూస్)

వైరా ఐఎంఎల్ డిపోలో మద్యం అమ్మకాలపై అదనంగా వసూలు చేస్తున్న వ్యాట్ టాక్స్ను నిలుపుదల చేయాలని రెండవ రోజు మద్యం షాపుల నిర్వాహకులు మద్యం డిపో ఎదురుగా నిరసన చేపట్టారు. వ్యాట్ టాక్స్ నిరసిస్తూబార్ షాపుల నిర్వాహకులు మద్యం కొనుగోళ్ల ను నిలిపివేశారు. డిపోలో మద్యం అమ్మకాలు లేకపోవడంతో డిపో వెలవెలబోయింది. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే మద్యం వ్యాపారులు మద్యం అమ్మకాలపై జీఎస్టీ ఇతర టాక్స్ లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని దీనికి అదనంగా వాట్ టాక్స్ పేరుతో మరో ఏడు శాతం పెంచటం వలన మద్యం వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం పాత విధానాన్ని అమలు చేయాలని వాట్ టాక్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్య పరిష్కరించే అంతవరకు కొనుగోలను నిలిపివేస్తామని హెచ్చరించారు. మద్యం డిపోలో గత రెండు రోజులుగా మద్యం కొనుగోలు నిలిచిపోవడంతో సుమారు 15 కోట్ల రూపాయల మద్యం లావాదేవీలు నిలిచిపోయా యి. ఈ సందర్భంగా ఐఎంఎల్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా నాయకులు గుర్రాల శ్రీనివాసరెడ్డి, గొర్రెపాటి నరేష్, సుబ్బారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వైన్ షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**-ఆర్.జీ-3 సేవా అధ్యక్షురాలు**

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 11 అక్షరం న్యూస్:

మహిళ తోనే మానవ ప్రగతి అని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్.జీ-3 సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. అలివేణి, కె.విజయలక్ష్మి అన్నారు.

సింగరేణి సేవా సమితి ఆర్.జీ-3 ఏ.పి.ఏ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కమ్యూనిటీహాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను సేవా అధ్యక్షురాలు లిశ్రీమతి ఎన్. అలివేణి సుధాకర రావు, శ్రీమతి కె. విజయలక్ష్మి వెంకటేశ్వర్లులి లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కేక్ ను కట్ చేసి అందరికి అభినందనలు తెలిపారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో సేవా సభ్యులు, సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. అలాగే వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళతోనే మానవ మనుగడ అని, ఆమె సహకారం లేనిదే ప్రగతి శూన్యం



అని, భార్యగా సమాన బాధ్యతలను నిర్వహిస్తూ గృహిణిగా, ఉద్యోగినిగా సేవలందిస్తున్న మహిళలను గౌరవించాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంతో, చాకచక్యంతో ముందుకెళ్లాలని అన్నారు. సింగరేణి సంస్థ మహిళల అభివృద్ధికోసం పాటు పడుతూ నిరుద్యోగ యువత కోసం టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ లాంటి డిమాండ్ ఉన్న వృత్తి శిక్షణ కోర్సులను ఉచితంగా నిర్వహిస్తుందన్నారు. ఇట్టి వేడుకలకు ఆర్.జీ-3 జీ.ఎం ఎన్.సుధాకర్ రావు, ఏ.పి.ఏ జీ. ఎం కె.వెంకటేశ్వర్లు లు హాజరై మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారులు పి.రాజేశం, మతిన్ హుస్సేన్, సేవా కార్యదర్శి కె. మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్.ఉమాదేవి, లేడీస్ క్లబ్ కార్యదర్శి సిహెచ్. గీతా రాణి, సేవా కోఆర్డినేటర్ బి. రాయమల్లుతో పాటు మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు, ఇతర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుసాల లో బొడ్రాయి ప్రతిష్టాపనకు తీర్మానం



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి11, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలలో బొడ్రాయి, గ్రామ దేవతలను ప్రతిష్ఠించాలని సోమవారం రోజు గ్రామస్థులు తీర్మానం చేశారు. అందుకు అనుగుణంగా భూలక్ష్మి ఊరు కొలుపులు, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపన, కోసం గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలవారికి ప్రాతినిధ్యం కల్పిస్తూ కమిటీ ఏర్పాటు చేశారు. బొడ్రాయి గ్రామదేవతలు, గ్రామ ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు తమను కష్ట, నష్టాల నుంచి కాపాడతారని, అమ్మవార్లకు ప్రతికగా ఊరు మధ్యలో బొడ్రాయిని ప్రతిష్ఠించి ప్రతీ యేటా కొలుపులు పూజలు, చేయడం,జాతర,లాంటి కార్య క్రమాలను నిర్వహించడం. ఆనవాయితీగా జరుగుతున్న ఆచారం. గ్రామ ప్రజలందరూ ఈ జాతర లో కుల మతాలకు అతీతంగా పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, కుల పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును ఎస్బిఐ వెంటనే అమలు చేయాలని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్బిఐ వద్ద ధర్నా...



ఖమ్మం/ తల్లాడ మార్చి 11( అక్షరంన్యూస్)

తల్లాడ స్థానిక ఎస్బిఐ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఎన్నికల బాండ్ల వివరాలను అందించాలని సుప్రీంకోర్టు తీర్పును నిర్లక్ష్యం చేసిన ఎస్బిఐ అధికారులను వెంటనే అరెస్టు చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను న్యాయ వ్యవస్థలను అపహాస్యం చేస్తుందని ఈ పరిణామాలకు ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలే ఉదాహరణ అని అన్నారు. ఎస్బిఐ బాండ్ల వివరాలు తమ వద్ద లేవని

మార్చి ఆరవ తేదీన సమర్పించాల్సిన వివరాలను చివరి రోజున గడువు పెంచాలని కోరటం వెనక కేంద్ర ప్రభుత్వ హస్తం ఉందని అన్నారు. ఎస్బిఐ ప్రజలదా మోడీదా అని ప్రశ్నించారు. ఎస్బిఐలో అనేకమంది ప్రజల డబ్బులు బ్యాంకుల్లో ఉన్నాయని ఈ విధంగా వివరాలు లేవని తెలియజేయడంతో భవిష్యత్తులో ప్రజలకు గ్యారెంటీ లేక ఎస్బిఐ పై నమ్మకం పోతుందని ఇప్పటికైనా స్పందించే వెంటనే వివరాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు, చల్లా నాగేశ్వరరావు, సోదా హనుమంతరావు, అనుమల కృష్ణయ్య,

యాస వెంకయ్య, గరిడేపల్లి రామకృష్ణ, కోటగిరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణాల రెన్యూవల్‌పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**
- **వ్యవసాయ ఇన్ ఫ్రా రుణ లక్ష్యాల సాధన దిశగా బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు సంయుక్త అవగాహన కార్యక్రమాలు**
- **స్వశక్తి మహిళా సంఘాలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రణాళిక**
- **యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చే దిశగా ప్రత్యేక కార్యాచరణ అమలు**
- **బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -11 అక్షరం న్యూస్

జిల్లాలో ఉన్న రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశంలో సమీక్షించారు.

లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,లి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1854 కోట్ల రూపాయల పంట రుణ లక్ష్యానికి డిసెంబర్ చివరి నాటికి 833 కోట్లు, 330 కోట్ల రూపాయల వ్యవసాయ టర్మ్ రుణాలకు గాను 491 కోట్ల రుణాలు అందించామని అధికారులు తెలిపారు. పంట రుణాల లక్ష్య సాధనలో 44.92 శాతం మాత్రమే ఉండటం పట్ల అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ అంశం కారణంగా రైతులలో రుణాల రెన్యువల్ పట్ల ఉన్న అపోహలు తొలగించాలని, క్లస్టర్ వారీగా రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతు రుణాల రెన్యూవల్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రుణాలను రెన్యువల్ చేసుకున్నప్పటికీ రుణమాఫీ లబ్ది చేకూరుతుందనే అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ ఇన్ ఫ్రా కింద ప్రస్తుత సంవత్సరం దాదాపు 50 కోట్ల రుణాలు మంజూరు చేయాల్సి ఉండగా 6 కోట్ల 17 లక్షలు మాత్రమే మంజూరు చేసామని, 12 శాతం లక్ష్యం చేరుకోవడం పట్ల అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఇన్ ఫ్రా రుణ లక్ష్యాలను సాధించే దిశగా బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు సంయుక్త అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వ్యవసాయ రంగంలో మరింత ఆదాయం ఆర్జించే విధంగా ఎటువంటి రుణాలు అందజేస్తారు అనే దాని పై అవగాహన కల్పించాలని అన్నారు.

కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, వేర్ హౌజ్ నిర్మాణం, సీడ్ ప్రొడక్షన్ మొదలగు కార్యక్రమాలకు సైతం రుణాలు మంజూరు చేసే అవకాశం ఉందని, కొంత మంది రైతులు బృందంగా ఏర్పడి అవసరమైన మౌలిక సదుపాయాలు రూపకల్పన చేసుకోవచ్చని అన్నారు.

జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ నాటికి 8823 స్వశక్తి సంఘాలకు 389 కోట్ల 70 లక్షలు, మెప్మా కింద 341 సంఘాలకు 35 కోట్ల 69 లక్షల బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు మహిళా సంఘాలకు రుణాలు అందించే విధంగా సంబంధిత అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. స్వశక్తి మహిళా సంఘాలు తీసుకునే రుణాలతో ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి ఒక్క మహిళా సంఘానికి అందించే రుణాలతో వారు ఏం చేస్తున్నారనే అంశంపై 15 రోజులలో నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది క్రింద రెండవ సారి 8 వేల 38 మందికి పంపిణీ చేశామని, ఆర్.పి లు, బ్యాంకర్లు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పీఎం స్వానిధి రెండో విడత కింద తిరిగి చెల్లించిన వారికి మూడవ విడత రుణాలు మంజూరు అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మెప్మా ఆర్.పి లు పీఎం స్వానిధి రుణాల మొండి బకాయిల రికవరీపై శ్రద్ధ వహించాలని అన్నారు.

స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల క్రింద యువతకు రుణాలు అందించాలని, స్టాండ్ అప్ ఇండియా క్రింద ఇప్పటి వరకు 108 యూనిట్లకు 1849 కోట్ల రుణాలు మంజూరు చేసి 498 మందికి ఉపాధి కల్పించామని, ముద్రా రుణాల కింద డిసెంబర్ చివరి నాటికి 15 వేల 453 మంది లబ్ధిదారులకు 129 కోట్ల 78 లక్షల రుణాలు అందించామని తెలిపారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని , ఈ పథకాల పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.

కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తూ ఉపాధి కల్పించే దిశగా యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించిందని, దీనికోసం వచ్చే ఐదు సంవత్సరాల కాలానికి 13 వేల కోట్లు నిధులను కేటాయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. పీఎం విశ్వకర్మ పథకం పట్ల విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, జిల్లాలో ఇప్పటి వరకు 3147 దరఖాస్తులు పీఎం విశ్వకర్మ పథకానికి వచ్చాయని, వాటి స్క్రూటినీ ప్రక్రియ నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన వారందరికీ పథకం అమలు అయ్యే విధంగా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం 2024-25కు సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సి.హెచ్. వెంకటేశ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, వివిధ బ్యాంకు మేనేజర్లు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు, వికలాంగులకు అన్నదానం,టవల్స్ పంపిణీ



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 11, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కందుకూరి పద్మ- ప్రకాశ్ రావు ల కుమారుడు కందుకూరి సాయినిఖిల్-అఖిల ప్రథమ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని సోమవారం రోజు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం వద్ద పలువురు నిరుపేదలకు, స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని వికలాంగులకు అన్నదానం తో పాటు టవల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు,

జడ్పీటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, దూడం రమేష్, కుమార్ కిషోర్, గూడ రమేశ్ శర్మ, కామని వెంకట రమణ, అమిరిశెట్టి తిరుపతి, బైరగోని ప్రభాకర్ గౌడ్ స్వర్ణకారుల సంఘం జిల్లా నాయకులు పొలాస సత్యనారాయణ, కనపర్తి భాస్కర్, జూపాక కుమారస్వామి, శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 21 వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 11 (అక్షరం న్యూస్):

వేములవాడ పట్టణంలోని 21వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి,కౌన్సిలర్ నరాల శేఖర్ తో కలిసి సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా రామతీర్థపు మాధవి మాట్లాడుతూ 14 వ ఆర్థిక సంఘం నిధుల నుండి 12 లక్షల రూపాయలు నిధులు 21 వార్డులో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం గురించి మంజూరు చేశామని వేములవాడ పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని గడపగడపకు సీసీ రోడ్లు పూర్తి చేసుకుంటున్నామని, పట్టణ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.ఇంకా వార్డులో ఏమైనా సమస్యలు ఉంటే కౌన్సిలర్ నరాల శేఖర్ కు గాని నేరుగా నాకు తెలియజేయండి అని అన్నారు. ఈ సందర్భంగా నరాల శేఖర్ 21 వార్డుకు సీసీ రోడ్డు కు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించి నందుకు మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి కీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో, బుస్స దశరథం,తుపుకారి అచ్చయ్య, తుపుకారి శ్రీనివాస్, వొడ్యాల వేణు, బుస్స బుచ్చిబాబు,దురిశేటి నాగరాజు, పొలాస శ్రీనివాస్, గంప రవీందర్, మామిండ్ల అంజయ్య. వార్డు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు కుమారుడి వివాహ పత్రిక ను అందజేసి, ఆహ్వానించిన ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం/ తల్లాడ మార్చి 11 (అక్షరంన్యూస్ )

ఈ నెల 15వ తేదీన బాపట్లలో జరగనున్న తన కుమారుడు నామ భవ్య తేజ - శేష మన్షో జ్యోతి వివాహ మహోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును స్వగృహంలో కలిసి కుమారుడి వివాహ పత్రిక అందజేసి, ఆహ్వానించారు.

నామ వెంట ఆయన కుమారుడు భవ్య తేజ కూడా ఉన్నారు.

## జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ




సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) మార్చ్ 11, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 10వ తేదీ ఆదివారం వరంగల్ జిల్లాలో జరిగిన 8వ జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పథకం సాధించగా ఏ అరుణ్,జి రిషి వర్ధన్ కట విభాగంలో బంగారు పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ అవసరమని అన్నారు.

## క్రేన్ వైర్ తెగి వ్యక్తి దుర్మరణం



హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 11(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో సోమవారం విషాద ఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి కుమారస్వామి (51) బ్రతుకుదెరువు కోసం వ్యవసాయ బావి పూడికతీత పనులు చేస్తుంటాడు. ఈ మేరకు మండలంలోని ముల్కనూర్ లో మారుపాక రాజమౌళి కుటుంబ సభ్యులకు చెందిన వ్యవసాయ బావి పూడికతీత పనులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు క్రేన్ వైర్ తెగడంతో రెడ్డి కుమారస్వామి బావిలో పడి మరణించాడు. మృతుడి భార్య రెడ్డి రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

## మహిళ న్యాయవాదుల రూమ్, చలివేంద్రం ప్రారంభించిన జడ్జీలు...!




రాజన్న సిరిసిల్ల/వేములవాడ, మార్చ్ - 11 (అక్షరం న్యూస్):

వేములవాడ కోర్టు నందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట రాజు ఆధ్వర్యంలో మహిళ న్యాయవాదులకు రూమ్, కోర్టు ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా వాటిని సోమవారం సీనియర్ సివిల్ జడ్జి సట్టు రవీందర్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ మహిళ న్యాయవాదులకు కోర్టులో ప్రత్యేక రూమ్ ఏర్పాటు చేయడం సంతోషకరమని, వేసవికాలం కోర్టుకు విచ్చేసే కక్షిదారులకు కోర్టు ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి దాహార్తిని తీరుస్తున్న బార్ అసోసియేషన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజిపి గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి నక్క దివాకర్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పురుషోత్తం, కిషోర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, చర్ల ఆనంద్ కుమార్, పర్లపెల్లి అంజయ్య, అవధూత రజనీకాంత్, కటకం జనార్ధన్, నాగుల సంపత్, మహిళ న్యాయవాదులు సంగీత, అన్నపూర్ణ, సుజాత, మమత, నయిమా నసీరా ,లక్ష్మి ప్రసన్న, సుప్రియ ఉన్నారు.

## మార్కెట్లో పనిచేస్తున్న అమాలీల సమస్యలను పరిష్కరించాలి....

**ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మంకెన కృష్ణ.**




ఖమ్మం/వైరా మార్చి 11 (అక్షరంన్యూస్)

ఏన్కూరు వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న అమాలీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మంకెన కృష్ణ డిమాండ్ చేశారు. మార్కెట్లో పనిచేస్తున్న హమాలీలకు భోజనం చేయడానికి షెడ్ ఏర్పాటు చేయాలని అన్నారు. మార్కెట్లో పనిచేస్తున్న అమాలీలందరికీ లైసెన్స్ ఇవ్వాలని, అమాలి పిల్లలకు చదువుకి సంబంధించిన గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. మార్కెట్ కమిటీ నిధుల నుంచి హమాలీలకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. అమాలీలకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,వేసవి కాలం కావున మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో అమాలి మరియు సిరి వ్యాపారస్తుల కొరకు వారి ఆరోగ్య పరిరక్షణ చేపట్టాలని కోరారు.మార్కెట్ కమిటీ పరిధిలోకి కొంతమంది వ్యక్తులు మద్యాన్ని సప్లై చేస్తున్నారు. వారి నుంచి అమాలీల్ని వారి ఆరోగ్యాన్ని పరీక్షించి మద్యానికి పాటు పడకుండా చూడాల్సిందిగా కోరారు. ప్రతి ఒక్కరికి లైసెన్స్ తో పాటు రెండు జతలు బట్టలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమాలి సంఘం నాయకులు రామారావు, వెంకన్న , రమేష్, నాగరాజు, సురేష్, కృష్ణ, నరసింహారావు , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటిలోకి కరుణ....



గోదావరిఖని ప్రతినిధి /పెద్దపల్లి/ మార్చి 11/అక్షరం న్యూస్:

గోదావరిఖని గాంధీ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మాజీ కౌన్సిలర్ బిజెపి నాయకురాలు ఆరె దేవ కరుణ ఎమ్మెల్యే మక్కా సింగ్ రాజ్ ఠాగూర్ సమక్షంలో కాంగ్రెస్ గూటిలో చేరారు ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాల్వ లింగస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చేతుల మీదుగా మాజీ కౌన్సిలర్ ఆరే దేవకర్ణ కి పార్టీ కండువా కప్పి పార్టీలోకిఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీ అధ్యక్షుడు గుండేటి రాజేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యుగంధర్,41వ డివిజన్ అధ్యక్షుడు ఫజల్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ,కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రటరీ దామూక,రాజిరెడ్డి,పవన్,ఉమారాణి, ఖమర్,అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## కొత్వాల ఆధ్వర్యంలో సీఎం సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి. 11/ అక్షరం న్యూస్బీ మణుగూరులో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగసభకు రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వం లో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాల్వంచ నుండి భారీగా తరళిన కాంగ్రెస్ శ్రేణులు. రైతన్నల అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి గుర్తుగా సభలో సీఎం రేవంత్ రెడ్డికి నాగలిని బహుకరించిన కొత్వాల. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జారె జానకి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్.డి.ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వర్లు, గంధం నరసింహారావు, భరత్, ఉండేటి శాంతి వర్ధన్ , యూత్ కాంగ్రెస్ మధు, బట్టు ప్రవీణ్, వజ్జల రాము, భావ్ సింగ్, బట్టు లక్ష్మణ్, యూసుఫ్, సాంబయ్య, కామాచారి, బ్రహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షిని కలిసిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షిని మణుగూరులో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మణుగూరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఇంచార్జితో పాటు ఏ.ఐ. సిసి ప్రధానకార్యదర్శి రోహిత్ చౌదరిని కలిశారు.

## దేశంలోని ప్రతీ కుటుంబం ప్రధాని మోదీ పరివారమే



- లాలు వ్యాఖ్యలపై బాజపా శ్రేణుల నిరసన..
- నేనూ మోదీ కుటుంబ సభ్యుడినేనంటూ ప్రదర్శన

భారత జాతీకీర్తిని అజరామరం చేస్తున్న భారత ప్రధాని మోదీని నేరుగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్న విపక్ష పార్టీ నేతలకు బిజెపి శ్రేణులు ఘాటుగా సమాదానమిస్తున్నారు. నేనూ మోదీ కుటుంబ సభ్యుడినేనంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నరేంద్ర మోదీకి బాసటగా నిలుస్తున్నారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలు ప్రసాద్ మోదీపై చేసిన విమర్శలకు నిరసనగ సోమవారం జిల్లాకేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద బిజెపి కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మునిసిపల్ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ, పార్టీ పిలుపు మేరకు మోదీ కా పరివార్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. దేశంలోని నూటా నలబై కోట్ల మంది ప్రజలు మోదీ కుటుంబమేనని స్పష్టం చేశారు. మోదీకి మద్దతుగా పెద్దఎత్తున తమ ప్రచార మాద్యమాల్లో తమ ప్రొఫైల్‌లను మార్చుకున్నట్లు వివరించారు. ఉద్దేశ్యపూర్వకంగానే ప్రతిపక్ష నేతలు మోదీపై వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని రాజగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసనలో మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, కౌన్సిలర్ రాజం మహంత కృష్ణ, దేవేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెంజార్ల రాకేష్, వేల్పుల రమేష్, సోడా బాబు, గుడ్ల సతీష్, పిట్టల వినయ్, బొడ్డుపల్లి సంపత్, మధుకర్, కుమారస్వామి, పోగుల రాజు, రాజేశం, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయ వ్యయలపై బడ్జెట్ సమావేశం

- మున్సిపల్ ను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తా.
- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు.



మున్సిపల్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బడ్జెట్ సమావేశం 24-25 సంవత్సర ఆర్థిక ఆదాయ వ్యయలపై, మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ను,శాసన సభ్యులు చింత కుంట విజయ రమణారావు సహకారంతో నిధులు వెచ్చించి మానేరు వాగు నుండి శాశ్వత మంచి నీటి పరిష్కారానికి పాలకవర్గ సభ్యులతో కలిసి కృషి చేస్తామని, అన్నారు.కౌన్సిలర్ల సౌజన్యంతో కాలనీలలో సిసి రోడ్లు డ్రైనేజీలతో పాటు ఇతర సమస్యలు కూడ పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం బడ్జెట్ పై సమావేశం కొనసాగింది 2024-25 మున్సిపాలిటీ ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ మొత్తం 960.67 లక్షలు కాగా 2024-25. సంవత్సరం సాధారణ నిధులు అంచనా ఆదాయం 291.77 లక్షలు కాగా అంచనా వ్యయం 307.59 లక్షలు 2023-24 సంవత్సరపు సవరణ అంచనా ఆదాయం 270.57 లక్షలు కాగా వ్యయం 253.95 లక్షలు గా పేర్కొన్నారు మిగులు ఆదాయం 13.35 లక్షల అని తెలిపారు. ఈ సమావేశంలో కమీషనర్ కట్ల వేణుమాధవ్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ కౌన్సిలర్లు పసెడ్ల మమత సంపత్, నిషాద్ రఫీక్, ఊట్ల వర ప్రదీప్, కూకట్ల గోపి, చింతల సునీత రాజు, గొట్టం లక్ష్మి మల్లయ్య, అనుమల అరుణ బాబురావు, రేవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, కోఆప్షన్లు సయ్యద్ సాజీద్ ఫాతిమ కలీం, మెంగాని రాధ, మేనేజర్ అలీముద్దీన్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## 7వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 11/అక్షరం న్యూస్:**

రామగుండం కార్పొరేషన్ 7వ డివిజన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా పోలాడి శ్రీనివాసరావును నియమించారు.సోమవారం గోదావరిఖని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పోలాడి శ్రీనివాసరావుకు నియామక పత్రం అందజేశారు.పార్టీ అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర పార్టీ ఆదేశాలు పాటిస్తూ ప్రజల్లో పార్టీ విస్తరణ పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కౌశిక హరి,అధికార ప్రతినిధి జావిద్ పాషా,అచ్చే వేణు, తోకల రమేష్, బొంతల భానుప్రసాద్,సట్టు శ్రీను తదితరులు పాల్గోన్నారు.

## పంటలు ఎండుతున్న పట్టించుకోరా

- ఎస్సారెస్పీ సాగునీరు వెంటనే విడుదల చేయాలి
- బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మార్చి 11 అక్షరం న్యూస్: మండల కేంద్రంలో సోమవారం రోజున బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు సాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి రైతులను నిలువున ముంచిందన్నారు. కాల్వల్లో నీరు లేక వాగుల్లో నీరురాక చెరువులు ఎండి భూగర్భ జలాలలో నీరు తగ్గడం వల్ల బావుల్లో మోటర్లు సైతం నీరు అందడం లేదన్నారు. గత నెల రోజుల నుండి పొలాలకు నీరు లేక పంటలు ఎండుతున్న రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సారెస్పీ సాగునీరు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువెరు సంపత్ కుమార్, తోట శ్రీధర్, పోగుల శ్రీనివాస్, పిల్లలమరి రాములు, బంగారి సతీష్, దాసరి కృష్ణ, చిర్లంచ తిరుపతి, పూరెల్ల దిలీప్, దాసరి ఆకాష్, సముద్రాల శ్రీనివాస్, నల్ల కేశవరెడ్డి,



# సామరస్యమే సమాజానికి రక్షణ కవచం...

**పోలీస్ కమిషనర్**



ఖమ్మం/ తల్లాడ మార్చి 11 (అక్షరంన్యూస్)

సామరస్యమే సమాజానికి రక్షణ కవచం లాంటిదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రంజాన్ పర్వదిన పండుగ సందర్భంగా సోమవారం పోలీస్ కమిషనర్ ముస్లిం మత పెద్దలతో సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ...మత సామరస్యానికి ప్రతీకగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వుందని పెర్కొన్నారు, అన్ని మతల కులాల వారు సోదర భావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు, మన భారత దేశం బిన్నత్వంలో ఏకత్వన్ని చాటుత ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని, అదే స్ఫూర్తితో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు, శాంతి భద్రతలు అదుపులో వుంటెనే అబివృద్ధి జరుగుతుందని గ్రహించాలని అన్నారు. ముస్లిం సోదరీ సోదరులకు పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని, ప్రార్ధనలు చేసే నమాజ్ సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చిన స్పష్టంగా మత పెద్దలు తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. రంజాన్ మాసంలో చిన్న నుంచి పెద్దల వరకు దైవ నామస్మరణలో ఉంటారని, నెల రోజుల పాటు జరిగే ఈ పవిత్ర మాసాన్ని దృష్టిలో ఉంచుకునిరంజాన్ మాసంలో ముస్లిం మత పెద్దలతో మరియు పోలీసు కలిసి ఒక పీస్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. రంజాన్ మాసంలో సాయంత్రం రోజా విడిచే సమయానికి ఎక్కడ కూడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో మత ఘర్షణల ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే నమ్మవద్దని తెలిపారు, వెంటనే పోలీసువారికి తెలుపాలని సూచించారు, పట్టణలలో గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా అన్ని మతాల పండుగలను, ఇతర మతాల వారు గౌరవించి ప్రతి పండుగను సోదరభావంతో జరుపుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా%ఒ%ఆర్డర్ జి. ప్రసాదరావు. ఎస్ బి ఏసీపి. ప్రసన్నకుమార్, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ అజీజ్ జామ మస్జీద్, ఎస్ డి షబ్బీర్ కుబా మస్జీద్ లో, ఎస్ డి మహబూబ్ అలీ అస్తబల్ మస్జీద్, హాఫీజ్ మన్నన్ హాలీమా ఖాటూన్, ఎస్ డి ఇస్మాయిల్ మోమినాన్ తదితరులు పాల్గొన్నారు.

## లస్నన్నపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం



కరీంనగర్/సైదాపూర్,మార్చి11(అక్షరం న్యూస్):మండలంలోని లస్మన్నపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అంగన్వాడి టీచర్ స్వరాజ్యం సోమవారం ఘనంగా శాలువాలతో సన్మానం చేసి సత్కరించారు.ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ కాయితరాములు మాట్లాడుతూ ..గత ఐదు సంవత్సరాలుగా గ్రామంలో ప్రజల సంక్షేమం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడ్డామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి,సంక్షేమం విషయంలో గ్రామస్తుల సహకారం ఎనలేనిదని కొనియాడారు.గ్రామం కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సైతం గ్రామ అభివృద్ధిలో తమ సహకారం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి గిరీష్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కవిత ,మాజీ వార్డు సభ్యులు రేగుల సురేష్ ,దొనపాటి రమ, మాతంగి వెంకటయ్య,కోఆప్షన్ సభ్యులు గుర్రాల మౌనిక, సింగల్ విండో డైరెక్టర్ దోనపాటి రామ్ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు..



ఖమ్మం /తల్లాడ మార్చి 11 (అక్షరంన్యూస్)

రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రకు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పద్మశాలి సంఘం ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసంలో సోమవారం సాయంత్రం ఆయన్ను సంఘం నాయకులు సామల నర్సయ్య, దాసరి శ్రీనివాస్,సామల రమేష్,మామిడాల శ్రీనివాస్, చిట్యాల వీరన్న,రుద్ర శ్రీకాంత్,మిడతనపల్లి ప్రకాష్,అందే సాంబయ్య,చెలుమల్ల కిరణ్,బోద్దుల సతీష్,జంజిరాల సోమేశ్వర్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## దేశంలోని ప్రతీ కుటుంబం ప్రధాని మోదీ పరివారమే

- **లాలు వ్యాఖ్యలపై బాజపా శ్రేణుల నిరసన**
- **నేనూ మోదీ కుటుంబ సభ్యుడినేనంటూ ప్రదర్శన.**



పెద్దపల్లి టౌన్ మార్చి 11 అక్షరం న్యూస్

భారత జాతీకీర్తిని అజరామరం చేస్తున్న భారత ప్రధాని మోదీని నేరుగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్న విపక్ష పార్టీ నేతలకు బిజెపి శ్రేణులు ఘాటుగా సమాదానమిస్తున్నారు అని నేనూ మోదీ కుటుంబ సభ్యుడినేనంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నరేంద్ర మోదీకి బాసటగా నిలుస్తున్నారని బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలు ప్రసాద్ మోదీపై చేసిన విమర్శలకు నిరసనగ సోమవారం జిల్లాకేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద బిజెపి కార్యకర్తలు నిరసన చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా మునిసిపల్ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ పార్టీ పిలుపు మేరకు మోదీకా పరివార్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు దేశంలోని నూటా నలబై కోట్ల మంది ప్రజలు మోదీ కుటుంబమేనని స్పష్టం చేశారు మోదీకి మద్దతుగా పెద్దఎత్తున తమ ప్రచార మాద్యమాల్లో తమ ప్రొఫైల్లను మార్చుకున్నట్లు వివరించారు ఉద్దేశ్యపూర్వకంగానే ప్రతిపక్ష నేతలు మోదీపై వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని రాజగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ నిరసనలో మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ కౌన్సిలర్ రాజం మహంత కృష్ణ దేవేందర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెంజార్ల రాకేష్ వేల్పుల రమేష్ సోడా బాబు గుడ్ల సతీష్ పిట్టల వినయ్ బొడ్డుపల్లి సంపత్ మధుకర్ కుమారస్వామి పోగుల రాజు రాజేశం సతీష్ తదితరులు పాల్గొన్నారు

## గాయత్రి డిగ్రీ పీజీ కళాశాల ఇన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం




పెద్దపల్లి రూరల్ మార్చి 11 అక్షరం న్యూస్ పెద్దపల్లి మండలం మారేడుగొండ గ్రామంలో గాయత్రి డిగ్రీ %ఒ%పీజీ కళాశాల వారు 50 మంది వాలెంటీర్స్ తో నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరంలో మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏంఈవో టి.సురేందర్ కుమార్ , ఎంపీఓ యు.సుదర్శన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ జానకి దేవి, పంచాయితీ సెక్రటరీ యు.ప్రదీప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి. సురేందర్ కుమార్ మాట్లాడుతూ మీరు భవిష్యత్తులో ఎంప్లాయ్ గా కాకుండా ఎంప్లాయర్ గా కావాలి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను విద్యార్థి దశ నుండే సమాజసేవ నేర్చుకోవాలి, చదువు యొక్క పరమార్థం ఏమిటంటే చదువుతోపాటు సమాజాన్ని చదవాలి, ఏలాంటి లాభపాక్షి లేకుండా చేయడమే సమాజ సేవ అని పుస్తకాలలోని నాలుగు పేజీలు చదవడం కాకుండా సమాజాన్ని చదవాలి అని తెలియజేశారు. మధ్యాహ్నం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ అవరరణలో కలుపు మొక్కలు తీయడం ,పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లొ గాయత్రి డిగ్రీ%ఒ%పీజీ కళాశాల కరస్పాడెంట్ అల్లెంకి శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి సమద్, అధ్యాపకురాలు ఆమని, గ్రామస్థులు తదితరులు. పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ సంక్షేమ పథకాలతో పార్టీలో చేరుట ఎంపీ బి.బి పాటిల్



మద్నూర్ / మార్చ్ 11(అక్షరం న్యూస్ – కామారెడ్డి )

జహిరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బి.బి పాటిల్ బీజేపీ పార్టీలో చేరడం తో తొలి సారిగా తన స్వంత గ్రామానికి రావడం జరిగింది.సోమవారం రోజున డో%శీ%గ్లీ మండలం సిర్పూర్ గ్రామంలో ఎంపీ బి.బి పాటిల్ గ్రామంలో ఉన్నటువంటి దేవాలయం లో ప్రత్యక ప్రార్థనలు చేయడం జరిగింది. బీజేపీ పార్టీ కార్యకర్తలు భారీ గా తరలి రావడం జరిగింది. ఆయా మండల కార్యకర్తలకు బీజేపీ పార్టీ కండువా వేసి పార్టీలో చేరడం జరిగింది. కార్యకర్తలు ఎంపీ బిబి పాటిల్ విజయం కోసం శాయశక్తులు, ఒక సైనికులుగా ఏర్పడి విజయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీ బి.బి పటేల్ పత్రిక మిత్రులకు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పాలన కు ఆకర్షతులై బి. ఆర్. ఎస్. పార్టీ నుండి బీజేపీ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. జహిరాబాద్ ఎంపీ గా ప్రజల కోసం పని చేయడం జరిగిందని తెలిపారు. వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి బిటి రోడ్ల వ్యవస్థ ఏర్పర్చి రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. కేంద్ర విద్యాలయాలు మంజూరు చేసి ఇక్కడ ప్రాంత పిల్లలు సి. బి. యస్. సిలబస్ చదువుకునే విధంగా కేంద్ర విద్యాలయాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జహిరాబాద్ ఎంపీ బీజేపీ పార్టిగా నేను అన్ని వర్గాల ప్రజల యొక్క ఆశీర్వాదం తో గెలుపొంది కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేసి మిగిలిన పనులు పూర్తి చేసి జహిరాబాద్ సెగ్మెంట్ ప్రజలకు బీజేపీ పార్టీ ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీ బి.బి పటేల్ తో పాటు రామ్ పటేల్, అక్షయ్ పటేల్, గజ్జు పటేల్, శంకర్ పటేల్, వెంకట్ కాలే ఆయా మండలాల బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 11:

రేషన్ డీలర్ల వద్ద అక్రమంగా పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి తరలిస్తుండగా పట్టుకున్నట్లు రఘునాథపల్లి ఎస్సై దూదిమెట్ల నరేష్ సోమవారం తెలిపారు. మద్యాహ్న సమయంలో అండర్పాస్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేయుచుండగా యాదాద్రి జిల్లా ఆలేరు మండలం శివలాల్ తండా గ్రామ శివారు గుండ్లగూడెంకు చెందిన గుగులోతు సురేష్ ట్రాలీలో రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గండిరామారం రేషన్ డీలర్ లక్ష్మయ్య వద్ద 5 క్వింటాళ్లు, మచ్చుపహాడ్ డీలర్ విమలాదేవి వద్ద 5 క్వింటాళ్లు, మరియాపురం డీలరు ఇన్నమ్మ వద్ద 5 క్వింటాళ్లు, ఇతరుల వద్ద మరో 5 క్వింటాళు రేషన్ బియ్యం కొనుగోలు చేసి తరలిస్తుండగా వాహనాన్ని స్వాదీనం చేసుకొని సురేష్ తో పాటు ముగ్గురు డీలర్లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## కార్పొరేట్ కు ధీటుగా లాల్ బహదూర్ స్కూల్...

**- చిర్ర యాకాంతం గౌడ్...**

మహబూబాబాద్/కేసముద్రం/మార్చి11/అక్షరం న్యూస్:-

కార్పొరేట్ స్కూల్లకు దీటుగా లాల్ బహదూర్ పాఠశాల ఉందని శ్రీ వివేక వర్ధిని స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు.సోమవారం నాడు కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని లాల్ బహదూర్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ జోగు డాంగయ్య అధ్యక్షన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిర్ర ఏకాంతం గౌడ్,విజయ్ కుమారులు పాల్గొని మాట్లాడారు... కేసముద్రం మండల కేంద్రంలోని కార్పొరేట్కు దీటుగా విద్యార్థులను తయారుచేసి, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలలకు ఈ పాఠశాల నుండి సీట్లు సాధించిన విద్యార్థులు ఉన్నారని తెలిపారు.అంతేకాకుండ లాల్ బహదూర్ పాఠశాలలో విద్యను అభ్యసించిన పుర్వ విద్యార్థులు వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.ఆట పాటలతో విద్యను నేర్పించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు అల్లి రమేష్,ఏర్పుల కుమారస్వామి,ఏర్పుల మహేందర్,బండారు రాజు,ఆవుల రాజు,మంచాల కుమార్,ఎసల్ల అనిల్, మెండే శరత్ చంద్ర,సోమరవి,ఎసల్ల సత్యనారాయణ, లింగస్వామి,మంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీరో బిల్లు రానివారు మండల పరిషత్ లో ధరకాస్తు చేసుకోవాలి

**సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు**



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ మార్చి11(అక్షరం న్యూస్)

జీరో బిల్ గృహ జ్యోతి పథకానికి అర్హులు కానీ వారు మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజా పాలన విభాగంలో ధరకాస్తు చేసుకోవాలని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణా రావు,ఏఈ ఋషిక తెలిపారు.సెస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.మండలంలోని సెస్ వినియోగదారులు తెల్ల రేషన్ కార్డు వుండి 200 యూనిట్ లోపల విద్యుత్ వినియోగించిన గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్ రాని వారు ఎవరైనా వున్నట్లయితే తిరిగి ప్రజా పాలనలో ధరకాస్తు చేసుకోవాలన్నారు.తెల్లరేషన్ కార్డు,ఆధార్ కార్డు,కరెంటు బిల్లు ప్రజా పాలన జీరాక్స్ పత్రాలను మండల పరిషత్ లో అందజేయాలన్నారు.

## గుండె పోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



మద్నూర్ / మార్చ్ 11(అక్షరం న్యూస్ –కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రానికి చెందిన నాగనాథ్ (50) ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుండె పోటు తో మరణించడం జరిగింది. సోమవారం రోజున పాఠశాలకు బయలు దేరి మార్గమధ్యం లో గుండె పోటు రావడం తో ఆసుపత్రి కి తీసుకోవెళ్లడం జరిగింది. అప్పటి వరకు తుది శ్వాస విడిచిపెట్టడం తో ఇంటికి తీసుకోవెళ్లడం జరిగింది. నాగనాథ్ మద్నూర్ మండలంలోని మెనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించే వాడు . నాగనాథ్ గుండె పోటుతో మృతి చెందటం వలన పాఠశాల విద్యార్థులు తోటి సహోచారా ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు ప్రగాఢ శానుభూతి తెలిపారు. అయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం అందించాలని కోరారు.

## విద్యుత్ కార్మికులకు అందాల్సిన డీఏ ను వెంటనే విడుదల చేయాలి

**టిఆర్.వీకే. ఎస్ ఆధ్వర్యంలో విద్యుత్ సౌధ నందు సిఎండి ని కలిసి వినతిపత్రం అందజేత**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /మార్చి.11/ అక్షరం న్యూస్బీతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న విద్యుత్ కార్మికులకు అందాల్సిన డీఏ ను వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్ విద్యుత్ సౌధ నందు తెలంగాణ ట్రాన్స్కో మరియు తెలంగాణ జెన్కో సిఎండి ఎస్.ఏ.యం .రిజ్వి మరియు తెలంగాణ జెన్కో డైరెక్టర్ సివిల్ ఎ. అజయ్ మరియు హెచ్.ఆర్ ను ,డైరెక్టర్ ప్రాజెక్ట్ ఎం. సచ్చిదానదం ను టిఆర్. వికె. ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కోడూరి ప్రకాష్ , రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ జెన్కో లో పనిచేస్తున్న కార్మికులకు , ఉద్యోగులకు , ఆర్టిజన్స్ కార్మికులకు మరియు పెన్షనర్ల కు 01-07-2023 నుండి ఇవ్వవలసిన డీఏ ను వెంటనే విడుదల చేయాలనీ ,01-01-2024 రావలిసిన డీఏ ను మంజూరుకు చర్యలు తీసుకోవాలని , వై.టి.పీఎస్ లో పనిచేస్తున్న ఓ అండ్ ఎం కార్మికుల్ని కేటిపిఎస్ కాంప్లెక్స్ లో సర్దుబాటు చేయాలనీ యాజమాన్యాన్ని కోరారు. కార్మిక నేతలు సమర్పించిన వినతిపత్రం పై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు .అనంతరం విద్యుత్ సౌధ నందు నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన ఎ. ప్రతాప్ మర్యాద పూర్వకముగా కలిసారు.

## జాగృతి ఆధ్వర్యంలో అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం



పెద్దపల్లి టౌన్ మార్చి 11 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం జాగృతి మండల సమాఖ్య అధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రామీణ అభివృధి అధికారి రవీందర్ హాజరై మహిళలు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కలిగి వుండాలని కుటుంబ ఆర్థిక అభివృద్ధికి మహిళల పాత్ర కీలకమని అన్నారు ఈ కార్యక్రమంలో లీడ్ జిల్లా మేనేజర్ వెంకటేష్ డి.పీయం తిరుపతి ఎ.పియం సంపత్ మరియు సీసీ లు అన్ని గ్రామ సంఘాల అద్యక్షులు కార్యదర్శిలు పాల్గోన్నారు.

# ఎలక్టోరల్ బాండ్ల అవకతవకలపై ఎస్.బి.ఐ, మోడీ బాగోతాలు బయటపెట్టాలి

- సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరించిన ఎస్బిఐ చైర్మన్ అరెస్టు చేయాలి ....
- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్.బి.ఐ ప్రధాన కార్యాలయం వద్ద భారీ ధర్నా
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్.




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మార్చి.11/ అక్షరం న్యూస్‌బీ ఎలక్టోరల్ బాండ్ల అవకతవకలపై ఎస్.బి.ఐ మరియు ప్రధానమంత్రి మోడీ బాగోతాలు బయటపెట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్.బి.ఐ ప్రధాన కార్యాలయం వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ మోడీ గుట్టు విప్పి, ఎస్.బి.ఐ చేస్తున్న న్యాయధిక్కరణ వాదాన్ని తిప్పి కొట్టాలని, మోడీకి అనుకూలంగా వివరిస్తున్న ఎస్.బి.ఐ చైర్మన్ ను అరెస్టు చేయాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు .ఎన్నికల బాండ్లు దాని వివరాలు గోప్యత విషయంలో సుప్రీంకోర్టు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలు నిర్లక్ష్యాన్ని చేస్తూ ఎస్.బి.ఐ తన తప్పులను కప్పిపుచ్చుకొని ప్రజలను మోసం చేసే పద్ధతిలో మోడీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు. సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యబద్ధంగా బ్యాంకులు తమ వద్ద ఉన్న ఎన్నికల బాండ్లు బహిరంగపరచాలని, బాండ్లు ఎవరెవరికి చెందాయో, ఎక్కడినుండి వచ్చాయో, ఏఏ పార్టీలకు ఇచ్చారో వ్యక్తుల వివరాలు వెబ్సైట్లో పెట్టాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పద్ధతిలో కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ మళ్ళీ వాయిదా తీర్మానాలు కోరడం సభ్య సమాజాన్ని కించపరచడమే అని ఆయన విమర్శించారు. ప్రజల సొమ్ముని యదేచ్ఛగా దోచుకుంటూ కార్పొరేట్ వ్యక్తులకు సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలు అప్పనంగా అమ్మే పద్ధతి మానుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఆయన కోరారు. పార్లమెంటు ఎన్నికల సమయం వస్తున్నందున జవాబుదారీతనంగా ఉండవలసిన ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు నేడు కేంద్ర ప్రభుత్వానికి దాసోహమై ప్రజా వ్యతిరేక విధానాలకు అనుకూలంగా పనిచేస్తున్న బ్యాంకులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వాన్ని కాపాడే విధంగా వ్యవహరిస్తున్న బ్యాంకర్లను తక్షణమే కఠిన శిక్ష విధించి, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను సైతం ఖాతరు చేయకుండా నిర్లక్ష్యాన్ని వహిస్తూ ఆదేశాలను ధిక్కరిస్తూ ఉన్న వ్యక్తులను గాని సంస్థలను గాని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, రేపాకుల శ్రీనివాస్, భూక్య రమేష్, లక్ష్మీదేవి పల్లి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఉప్పరపల్లి నాగేశ్వరరావు, పట్టణ నాయకులు డి వీరన్న ,ఎస్ లక్ష్మి ,దారావత్ వెంకన్న, నందిపాటి రమేష్ ఎన్ఎస్ రాజు ,రాజారావు, కొత్తపల్లి రమేష్, బాబు వై వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, రాములు, రఘు ,రమ, సంధ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గీటురాయి రమజాన్ ప్రత్యేక సంచిక లోని వ్యాసాలు చక్కటి స్ఫూర్తినింపుతాయి

### గీటురాయి వారపత్రిక ముద్రించిన రమజాన్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ఖమ్మం జిల్లా /ఖమ్మం/ మార్చి.11/ అక్షరం న్యూస్‌బీ రమజాన్ ఉపవాసాల పరమార్ధమేమిటి? సహెరీ, ఇఫ్తార్ శుభాల సంగతులు, రమజాన్ మనలో ఎలాంటి మార్పు కోరుతుంది ,తదితర విశేషాల సమాహారంతో గీటురాయి వారపత్రిక ముద్రించిన రమజాన్ ప్రత్యేక సంచికను జమాఅతె ఇస్లామీ హింద్ తెలంగాణ లీగల్ అఫైర్స్ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ మలిక్, మాజీ అధ్యక్షులు ఖలీల్ అహ్మద్ ఖాన్ సోమవారం ఆవిష్కరించారు. ఖమ్మం పట్టణంలో అజీజ్ సందులో గల జమాఅతె ఇస్లామీ హింద్ కార్యాలయంలో ఖిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన గీటురాయి రమజాన్ సంచిక ఆవిష్కరణ అనంతరం ముహమ్మద్ ఇల్యాస్ మాట్లాడుతూ రమజాన్ ఉపవాసాలు మనిషిలో ఎలాంటి మార్పు తీసుకొస్తాయో ఇందులోని వ్యాసాలు చక్కటి స్ఫూర్తినింపుతాయని ఆయన అన్నారు. రోజాలు, తరావీహ్ నమాజులు, ఖుర్ఆన్ పారాయణం చేస్తూ రమజాన్ నెల రోజులను ముస్లిములు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ముస్లిములకు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా మాట్లాడుతూ జకాత్ పేదల హక్కు అని స్థితిమంతులు తమ సంపదలోనుంచి జకాత్ దానాన్ని నిరుపేదలకు పంచాలని ఆయన కోరారు. ఇస్లామ్ పట్ల అపోహలు, అపార్థాలను తొలగించి నాలుగు దశాబ్దాలుగా గీటురాయి పత్రిక భిన్న వర్గాలకు వారధిగా నిలుస్తోందని ఆయన అన్నారు. ఈ పత్రికను ప్రజల్లోకి తీసుకెళ్లి రమజాన్ విశిష్టత గురించి తెలియజేయాలని ఆయన చెప్పారు. పవిత్ర రమజాన్ నెల విశిష్టతపై రచయితలు చేసిన విశ్లేషణలు చక్కని అవగాహన కల్పిస్తాయని అన్నారు.




# ఎస్సీ ఎస్టీ ఉద్యోగ,నియామకాల్లో అవకతవకలు ప్రమోషన్లలో నష్టం జరిగితే సహించేది లేదు

**వడ్డేపల్లి రాంచందర్**

**భారత ప్రభుత్వ ఎస్సీ కమిషన్ సభ్యులు.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 11/అక్షరం న్యూస్:

దక్షిణాది రాష్ట్రాలతో పాటు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల లో ఇతర రాష్ట్రాలలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగాల నియామ కాలలో అవకతవకలు జరిగిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో నష్టం వాటిల్లిన సహించేది లేదని, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ హెచ్చరించారు.నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులుగా రాష్ట్రపతి ద్వారా నియమితులైన వడ్డేపల్లి రామచందర్ ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకత్వం సోమవారం మార్కండేయ కాలనీలోని స్వర్ణ భారతి భవన్ లో మర్యాదపూర్వకం గా కలిశారు.వడ్డేపల్లి రామచందర్ నేషనల్ కమిషన్ సభ్యులుగా నియమితులు కావడం పట్ల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకత్వం శుభాకాంక్షలు తెలిపింది.పూల బొకే అందించి శాలువా తో ఘనంగా సన్మానించారు.స్వీట్స్ తినిపించి అభినందించారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రామచందర్ మాట్లాడారు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ తమిళనాడు,కర్ణాటక,కేరళ,పాండిచ్చేరి రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల నియామకాలు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, ఎస్సీ ఎస్టీల సాధక బాధకాలలో అణగారిన ప్రజలకు ఎస్సీ కమిషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.సింగరేణి, ఎన్టిపిసి,ఆర్ ఎఫ్ సి ఎల్,టి ఎస్ ఆర్ టి సి ఇతర ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కార్మికుల ప్రమోషన్లలో అవకతవకలు చోటు చేసుకున్న ఎలాంటి పైరవీలకు తావు ఇవ్వకుండా క్రమశిక్షణతో వారికి న్యాయం చేస్తానన్నారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు అణగారిన వర్గాల వారు ఎవరికి ఏ ఆపద వచ్చినా తనను స్వయంగా కలవవచ్చునని ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్అండ్ మానిటరింగ్ కమిటీ, సభ్యులు బొంకూరి మధు,రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నెరువట్ల రాజలింగం, నాయకులు మంతెన శ్యాం కుమార్,తదితరులు పాల్గొన్నారు.

### డిజిపి కలెక్టర్, ఎస్పీ లను కూడా, ప్రాసిక్యూట్ చేసే అధికారం నేషనల్ ఎస్సీ కమిషన్.కు ఉంటుంది.. బొంకూరి మధు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎస్సీ ఎస్టీ లపై అత్యాచారము అట్రాసిటీ కేసుల పట్ల అధికారుల నిర్లక్ష్యం,భూ పంచాయతీల విషయంలో దళితులకు అన్యాయం జరిగితే బాధితులకు అండగా ఉండి అవసరమైతే రాష్ట్ర డిజిపి జిల్లాలో కలెక్టర్ ఎస్పీలను కూడా ప్రాస్క్యూట్ చేసే అధికారం నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులుగా శ్రీ వడ్డేపల్లి రామచందర్ గారికి ఉంటుందని సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు అన్నారు.

సింగరేణి,ఎన్టిపిసి ఇతరత్రా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కార్మికులకు ప్రమోషన్ పాలసీలో నష్టం ఉద్యోగ నియామకాలలో అవకతవకలు జరిగిన సంబంధిత అధికారులు కూడా విచారించి బాధితులకు న్యాయం చేసే అధికారం ఉంటుందన్నారు. దేశంలోనే అత్యున్నతమైన నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ గా భారత ప్రభుత్వం చేత నియమించబడ్డ వడ్డేపల్లి రామ్ చందర్ కి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ దళిత ఉద్యోగులకు అణగారిన దళిత వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో దళితుల పక్షాన అండగా ఉండాలని ఆయన వడ్డేపల్లి రామచందర్ కి విజ్ఞప్తి చేశారు.

## ఎన్టిపిసి జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ లో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవం



జ్యోతి నగర్ మార్చ్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. క్లబ్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టిపిసి తెలంగాణ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేశారు ఉమెన్స్ డే పురస్కరించుకొని మహిళలకు త్రో బాల్ పోటీలు నిర్వహించారు., జ్యోతిక క్లబ్ అధ్యక్షుడు సింగర్ రాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈజిఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ జ్యోతిక ప్రధాన కార్యదర్శి మెరుగు రాజా నరసయ్య సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సైన్ ఉపాధ్యక్షులు చిన్నికృష్ణ సంపత్ సాంబయ్య కందుల సత్తయ్య గుర్తింపు యూనియన్ నేతలు కందుల స్వామి అధికారుల సంఘం అధ్యక్షులు ఎంజే నాయుడు కార్పొరేటర్ కొలిపాక సుజాత కొలను కవిత రెడ్డి సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ నిర్వాహకులను అభినందించారు. త్రో బాల్ విజేతలు సంధ్యారెడ్డి అర్చన పద్మ భాగ్యకు బహుమతులు అందజేశారు

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళా బృందం ద్వారా ప్రజలకు అవగాహన



వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:-జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం గ్రామంలో పోలీస్ కళాబృందం వారిచే సామాజిక అంశాలపై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయసహకారులు ఉంటాయని ,నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై శ్రీనివాస్,అదిల్ , ఎంపీటీసీ,మాజీ సర్పంచ్, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం బొమ్మకే పరిమితం ..

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**




ఖమ్మం/తల్లాడ మార్చి 11 (అక్షరంన్యూస్)

భద్రాచలం/మణుగూరు : గత పదేళ్లలో ఎన్ని ఇళ్లు ఇచ్చారని, డబుల్ బెడ్రూం బొమ్మకే పరిమితమైందని మాజీ సీఎం కేసీఆర్ ను ఉద్దేశించి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యనించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో జరిగిన సభల్లో పొంగులేటి మాట్లాడారు. రాష్ట్రాన్ని రూ.7లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన గత ప్రభుత్వం భద్రాద్రి రాముడికి రూ.100కోట్లు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదో గ్యారంటీగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు చేస్తామని తెలిపారు. దళిత, గిరిజనులకు రూ. 6లక్షల చొప్పున, మిగిలిన వారికి రూ. 5 లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి ఇస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2.90 లక్షల డబుల్ బెడ్రూం ఇళ్ల టెండర్లు పిలిచి 1.49 లక్షలు మాత్రమే నిర్మించి.. కేవలం 90వేలు మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేసిందన్నారు. గత ప్రభుత్వంలాగా పింక్ కండువాలకే కాకుండా... గ్రామసభలు నిర్వహించి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వర్తింపజేస్తామని అన్నారు. ఈ సభల్లో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, మట్టా రాగమయి, రాంచందర్ నాయక్, తెల్లం వెంకట్రావ్, కూనంనేని సాంబశివరావు, రాందాస్ నాయక్, డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, బొర్రా రాజశేఖర్ , మువ్వా విజయ బాబు, తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు కొలువులు సాధించిన గాయత్రి విద్యానికేతన్ టీచర్‌కి సన్మానం




**పెద్దపల్లి టౌన్ మార్చి 11 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో గత 10 సంవత్సరాలుగా ఫిజిక్స్ టీచర్ గా పనిచేస్తున్న గూడ శైలజ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గురుకుల టీచర్ల పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 21 వ ర్యాంక్ సాధించి పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ఫిజికల్ సైన్స్ ఉద్యోగాన్ని మరియు రాష్ట్ర స్థాయి 43 వ ర్యాంక్ సాధించి గురుకుల జూనియర్ లెక్చరర్ ఫిజిక్స్ ఉద్యోగాన్ని సాధించడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో గాయత్రి విద్యా నికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్,శైలజను శాలువాతో సత్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో పనిచేస్తూ ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అనేది గొప్ప విషయం అనీ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా విజయం మన సొంతం అవుతుందని తెలిపడానికి శైలజ సాధించిన ఈ ఉద్యోగాలే నిదర్శనం అని శైలజను అభినందించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ సహచర ఉపాధ్యాయులు రజియుద్దీన్ నవీన్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## గౌడ కులసంఘ భవనానికి భూమిపూజ



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం / మార్చి 11 అక్షరం న్యూస్:** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో ఖానాపురం మండలకేంద్రంలోని గౌడ కులసంఘ భవనానికి భూమిపూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తన నియోజకవర్గ నిధుల నుండి 5లక్షల రూపాయలు గౌడ కులసంఘ భవనానికి కేటాయించారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ విస్మరించకుండా ప్రతివారికీ న్యాయం చేయడానికి ఏ మ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, ప్రతి కుటుంబానికి న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు యడ్ల భిక్షంరెడ్డి, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు వెంకటప్రసాద్ లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**పెద్దపల్లి రూరల్ మార్చి 11 అక్షరం న్యూస్:** ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కొత్తపల్లి గ్రామానికి చెందిన రాయమల్లు(45) ఈరోజు ఉదయం పశువుల మేతకని ఇద్దరు వ్యక్తులు రాగినేడు చెరువు దగ్గరకు వెళ్లగా ఒక వ్యక్తి చెరువులో దిగి పశువులను మలుపుతుండగా ఎంతసేపటికి రాకపోయేసరికి చెరువు దగ్గర వెళ్లి చూడగా చెరువులో పడి ఉండడాన్ని గమనించారు. అప్పటికే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు చెల్లించండి

- కలెక్టర్‌కు వినతి పత్రం




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 11 అక్షరం న్యూస్:** గ్రామ పంచాయతీలలో తాము చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని చెల్లించాలని కోరుతూ రామగిరి మండల తాజా, మాజీ సర్పంచులు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి వినతిపత్రం అందించారు. 2019-2024 వ సంవత్సరంలో మధ్య తాము గ్రామాల అభివృద్ధికి నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు. ముఖ్యంగా గ్రామాలలో సిమెంటు రోడ్డులు, డ్రైనేజీలు, ప్రకృతి వనాలు, రైతు వేదికలు, వైకుంఠ దామాలు, ట్రాక్టర్ డీజిల్ బిల్లులు, ఇతరాత్ర పనులకు లక్షలాది రూపాయలు వెచ్చించామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటికీ సంబంధించిన రాష్ట్ర, కేంద్ర ఆర్థిక అభివృద్ధి నిధులు 16 నెలలుగా పడలేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొండవీన ఓదెలు యాదవ్ (నాగపల్లి), అల్లం పద్మా తిరుపతి (పన్నూరు), పల్లె ప్రతిమ పివి రావు (రత్నాపూర్), గాజుల ప్రశాంతి (నవాబ్ పేట), మైదం కుమార్ (ఆదివారం పేట), బుర్ర పద్మ శంకర్ (బేగంపేట్), బడికెల విజయ శ్రీనివాస్ (లద్నాపూర్), చింతపట్ల నాగరాజు (పెద్దంపేట్), దాసరి శంకర్ (చందనాపూర్), జగన్నాధుల హరీష్ (సింగిరెడ్డిపల్లి) పాల్గొన్నారు.

## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కార్యాలయ విధులకు అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలి
- ప్రజా సమస్యల పట్ల అలసత్వంతో వ్యవహరిస్తే చర్యలు
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయంలో అవసరమైన సదుపాయా లపై ప్రతిపాదనలు సమర్పించాలి
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -11 అక్షరం న్యూస్:** ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన తోట సంతోష్ తాను దివ్యాంగుడి నని తనకు సదరం సర్టిఫికెట్ వచ్చినప్పటికీ పెన్షన్ రావడంలేదని దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణం జ్యోతినగర్ కు చెందిన నూతి రామస్వామి తన కుమారుడు ఆస్తి పంపకం చేయమని ఇంటికి వచ్చి చిత్రహింసలకు గురి చేస్తున్నారని, తనకు, తన భార్యకు రక్షణ కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ,లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విధులకు హాజరయ్యే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, సకాలంలో కార్యాలయ విధులకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని పలుమార్లు సూచించినప్పటికి పలు అధికారులు ఆలస్యంగా రావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తు లో తీరు మార్చుకోవాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యాలయ పని వేళల్లో జిల్లా అధికారులు క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్లే పక్షంలో కార్యాలయంలో బాధ్యత గల మరో అధికారి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వివిధ పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో కార్యాలయ సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని పలు కార్యాలయాలలోని సిబ్బంది తమ సమస్యలు తెలిపేందుకు వస్తున్న ప్రజలతో బాధ్యతారహితంగా, అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ప్రతి జిల్లా అధికారి తన కార్యాలయ పరిధిలో సమావేశం నిర్వహించుకుని ప్రజలతో వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యలు తెలియజేసేందుకు కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రజలకు సేవ చేసేందుకే ప్రభుత్వం మనకు జీతం చెల్లిస్తుందని ఆ అంశాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచు కోవాలని, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, ప్రజలతో అమర్యాదగ మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను అత్యధిక ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మనకు వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి పై కార్యాలయాలకు పంపితే, ఆ దరఖాస్తుల స్థితిగతులపై నిరంతరం ఫాలో అప్ చేయాలని, మన సొంత సమస్య పరిష్కారానికి ఏ విధంగా పరితపిస్తామో, అదే శ్రద్ధతో మన కార్యాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారం అయ్యేవరకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రతి జిల్లా అధికారి కార్యాలయంలో అవసరమైన సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని, ప్రతి జిల్లా అధికారికి తప్పనిసరిగా ప్రత్యేకమైన క్యాబిన్ ఉండే విధంగా అవసరమైన పార్టీషన్ చేసుకోవాలని, అదేవిధంగా కార్యాలయానికి అవసరమైన సామాగ్రి, ఇతర వసతుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సిహెచ్. మధుమోహన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యస్‌బిఐటికి ప్రతిష్టాత్మకమైన న్యాక్ A గుర్తింపు...






**ఖమ్మం /తల్లాడ మార్చి 11 (అక్షరంన్యూస్):** కళాశాలలకు జాతీయ స్థాయిలో ప్రమాణాలకు గుర్తింపుగా ఇచ్చే నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) %ూ% ం శ్రేణి ఖమ్మం ఎస్.బి. ఐ.టి. ఇంజినీరింగ్ కళాశాల కు లభించిందని చైర్మన్ గుండాల కృష్ణ తెలియజేశారు. గతంలో ఉన్న %దీ%ం కంటే తమ కళాశాల మరిన్ని వసతులు, ప్రమాణాలను పాటించడంతో పాటు డిజిటల్ క్లాస్ రూమ్స్, అత్యాధునిక ల్యాబ్స్ మరియు లైబ్రరీ ఏర్పాటు చేయడంతో ప్రతిష్టాత్మకమైన %ూ% ం గ్రేడ్ ను సాధించగలిగాయని తెలిపారు. ఖమ్మం నగరంలో %ూ% ం గ్రేడ్ సాధించిన మొట్ట మొదటి ఇంజనీరింగ్ కళాశాల తమ యస్.బి.ఐ.టి. అవ్వడం గర్వకారణం అని కృష్ణ వెల్లడించారు.ఈమేరకు సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు అందించాల్సిన ప్రమాణాలలో, అధ్యాపకులు ఎంపికలో మరియు ఇతర సాంకేతిక విషయాలలో ఎక్కడా రాజీపడలేదని, తమ కృషికి తగినట్లుగా తమ కళాశాలకు న్యాక్ %ూ% ం గుర్తింపును ఇవ్వడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ గుర్తింపుకు తగ్గట్లుగా తాము మరింత భాధ్యతతో ముందు ముందు మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, హెడ్స్ , డైరెక్టర్స్ అందరి కృషి వల్లే తమకు న్యాక్ గుర్తింపు వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ డా.జి. రాజ్కుమార్ తెలిపారు. ఇది సమిష్టి కృషి అని, వివిధ కమీటీలు వారి వారి భాధ్యతలను సక్రమంగా నిర్వహించడం ద్వారా తమకు ఈ గుర్తింపు వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా న్యాక్ అందించిన ఈ గుర్తింపు 5 సంవత్సరముల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తదనంతరం విద్యార్థులు, అధ్యాపకులకు యాజమాన్యం బోజనాలు ఏర్పాటు చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి లు, తదితరులు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మ దహనం చేసిన మాజీ ఎమ్మెల్యేతో సహా పలువురికి నోటీసులు

**జ్యోతి నగర్ మార్చ్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసినందుకుగాను ఎన్ టి పి సిపోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్టిపిసి లోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ వద్ద గత నెల 6న బిఆర్ఎస్ పార్టీమాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అయిన కుమ్మరి శ్రీనివాస్ ఈదునూరి శంకర్, ఈదునూరి పర్వతాలు, కృష్ణవేణి, పగడపల్లి నారాయణ, గఫార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చ వేణు, బుల్లెట్ శీను, జావిద్ పాష, భాషాంపల్లి శ్రీనివాస్, మూల విజయ రెడ్డి అయిత శివకుమార్ మరియు శ్రావణ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఎల్ దిష్టిబొమ్మ దహనం చేసిన విషయమై ఎన్ టి పి సి టౌన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మెరుగు లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు పై ఎన్ టి పి సి ఎస్ ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా సోమవారం ఎన్ టి పి సి . ఉదయ్ కిరణ్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కి మిగతా నిందితులు అందరికీ 41-ఏ సి ఆర్ పి ఎస నోటీసులు జారీ చేశామని ఎస్ఐ తెలిపారు

## ఎన్ఎస్ఎస్ శిబిరంలో మానవ సంబంధాలు పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి




- ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి

**కరీంనగర్/సైదాపూర్,మార్చి11(అక్షరం న్యూస్):** ఎన్ఎస్ఎస్ శిభిరం లో మానవ సంబంధాలు పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు పచ్చదనం పరిశుభ్రత మానవ సంబంధాల అభివృద్ధిపై అవగాహన కల్పించాలని సైదాపూర్ ఎంపీపీ,ఎంపీటీసీ లఫోరము రాష్ట్ర అధ్యక్షుడు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో సింగపూర్ లోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వేసవికాల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ను ఉద్దేశించి మాట్లాడుతూ..... సమాజాన్ని రక్షించేది సమాజాన్ని చైతన్యవంతుల్ని చేసే బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పైన ఉన్నదని గుర్తు చేశారు. సమాజంలో ఉన్న రుగ్మతలపైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పించి,ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమాజంలో సేవా దృక్పథాన్ని, పరిసరాల పరిశుభ్రత,గురించి ఎన్ ఎస్ ఎస్ వాలంటర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎన్ హనుమకుమార్ అధ్యక్షతన జరిగినతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ గిరీష్,పంచాయతీ సెక్రటరీ గాజుల శ్రీలక్ష్మి, కాగిత పద్మ,రాములు,మల్లారెడ్డి.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు కవిత,పాల్సాని రామ్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గబిడ తిరుపతి,వి ఓ ఏ శ్రీలత ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కమిటీ మెంబర్లు మాడుగు ల అశోక్,కూన కోమల,పోరెడ్డి హరీష్,హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల మహాసభను విజయవంతం చేయాలి



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మార్చ్ 11 అక్షరం న్యూస్:** ఈనెల 17న జరగబోయే గ్రామీణ వైద్యుల మహాసభను విజయవంతం చేయాలని గ్రామీణ వైద్యుల వరంగల్ జిల్లా అధ్యక్షులు బుర్గుల రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం డివిజన్ కేంద్రంలో జిల్లాస్థాయి ఆర్ఎంపీ, పీఎంపీ ల సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షుడు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆర్ఎంపి పిఎంపి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు హరిబాబు,, నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు స్వామినాథ్గా, డివిజన్ కార్యదర్శి కే భరత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న గీసుకొండ మండల పరిధిలో గల ఎస్ఎస్ గార్డెన్ లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటగా జరిగే వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని, ప్రతి ఆర్ఎంపీ,పీఎంపీ కర్తవ్యంగా హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి రమేష్, పి రమేష్ జిల్లా జనరల్ సెక్రెటరీ పి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, వరంగల్ జిల్లా అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, పి హనుమయ్య, శ్రీనివాస్ మధుసూదన్, ధనంజయ యాదగిరి ఐలయ్య రహీముద్దీన్ చక్రపాణి, రాజు, శ్రీనివాస్ జీవన్, తదితరులు హాజరయ్యారు.

## కొబ్బరి ముక్కలు పోగు చేసుకొనుటకు టెండర్-కమ్ బహిరంగ వేలము ప్రకటన...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్- 11 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారం జోడి ఆంజనేయస్వామి ఆలయం నందు ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ(మం), అగ్రహారం గ్రామములో వెలసియున్న శ్రీ హనుమాన్ దేవాలయము ఆవరణలో తేది: 15-04-2024 నుండి తేది: 14-04-2025 వరకు ఒక సంవత్సరము కొరకు (1) కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనుటకు టెండర్-కమ్-బహిరంగ వేలము తేది:12-03-2024 రోజును మధ్యాహ్నం 12.00 గంటలకు దేవాలయ ఆవరణలో నిర్వహించుటకు నిర్ణయించనైనది. ఇట్టి వేలములో పాల్గొనే వారు ఈ క్రింది విధముగా 1.00.000 రూపాయలు డిపాజిట్ చెల్లించి, వేలములో పాల్గొనవలసిందిగా కోరుతున్నాము. తేది: 15-04-2024 నుండి 14-04-2025 వరకు (ఒక సంవత్సరం) ప్రకటన వెలువడిన తేది నుండి టెండర్-కమ్-బహిరంగ వేలము రోజు ఉదయం 11.00 గంటల వరకు సదరు ఆలయ కార్యాలయం నందు షెడ్యూల్ ఇట్టి వేళముకు సంబంధించిన వివరములకు ఆలయ కార్యాలయము నందు సంప్రదించగలరు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ. మారుతి ఒక ప్రకటనలో తెలిపారు.

## పురుగుమందుల వాడకంపై అవగాహన ర్యాలీ



**కరీంనగర్/సైదాపూర్,మార్చి11(అక్షరం న్యూస్):** మండలంలోని ఎక్లస్పూర్,ఆరెపల్లి,గర్రెపల్లి గ్రామాల్లో గ్రామ రైతులకు డబ్ల్యూడబ్ల్యూఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బిసిఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పురుగుల మందుల వాడకం పై అవగాహన ర్యాలీ రైతులతో తీశారు.అనంతరం వార్ మాట్లాడుతూ..పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పక రక్షణ దుస్తులు(పిపిఈ)ధరించాలని, ప్రమాదవ శాత్తు మందు ద్రావణం మన శరీరం పై పడినట్లయితే ఈ మందు మన శరీరంలోకి ప్రవేశించే ఆస్కారం ఉందని,ఈ మందు జననేంద్రియాల నుండి వంద శాతం శరీరంలోకి వెళ్లే ఆస్కారం ఉందని,దీని వల్ల మనుషులకు రకరకాల జబ్బులు,చర్మ రోగాలు, క్యాన్సర్లు వచ్చే అవకాశ ఉంటుందని,రక్షణ దుస్తులు ముఖానికి మాస్క్,తలకి హెల్మెట్,శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు,కళ్ళకి అద్దాలు,చేతులకు గ్లౌజులు, కాళ్ళకి బూట్లు వేసుకొని స్ప్రే చేయాలని,అలాగే ఎరుపు రంగు గుర్తు కలిగినటువంటి మోనో ఇతర మందులు వాడరాదని,పురుగు మందులు కొట్టేటప్పుడు రెండు మూడు రకాల పురుగుల మందులు కలిపి కొట్టరాదని,మార్కెట్లో కాంబినేషన్ రూపంలో కాంబినేషన్ పెస్టిసైడ్స్ దొరకడం జరుగుతుందని.ఈ కాంబినేషన్ పెస్టిసైడ్స్ వాడాలని,రైతులు ఐఎల్ఒ-138 ప్రకారం బాల కార్మికులతో ఎలాంటి పనులు చేయించరాదని,రైతులు కూలీలకు కనీస వేతన చట్ట ప్రకారం కూలీ డబ్బులు చెల్లించాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,రైతులు తమ పంట వివరాలను పెట్టుబడి కార్డులో రాసి భద్రపరుచుకోవాలి అని,పై విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణను కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు రమేష్,సాయి కిరణ్,తిరుపతి, జితేందర్ రెడ్డి,శ్రీనివాస్,సోనీ, మమత ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

**- ఎంపిపి ఆరెల్లి దేవక్కకొమురయ్య గౌడ్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 11 అక్షరం న్యూస్:** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంపిపి అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని లోంకకేసారం గ్రామంలో 28 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపిటిసి కొట్టే సందీప్, మాజీ సర్పంచ్ ఎండి మంజూరు లతో కలిసి ఎంపిపి భూమి పూజ చేశారు . అనంతరం ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పెద్దపీట వేసినట్లు తెలిపారు. మంథని నియోజకవర్గం అభివృద్ధికి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఎంతగానో కృషి చేస్తున్నారని, అన్ని గ్రామాల అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, గత ప్రభుత్వాలు హామీ లకే పరిమితమయ్యాయని , ఇచ్చిన పనులను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేసేందుకు రాష్ట ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారనీ తెలిపారు .తమ పార్టీ నాయకులను విమర్శించడం మాని ప్రజలకు సంక్షేమ పథకాలను మంజూరు చేయడానికి కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వీరవేని శ్రీనివాస్,ఎం.డి.సలీం,పిట్టల సదానందం, నామనిరామ్మూర్తి, బోయని కొమురయ్య, రంగు శంకరయ్య, నామిని మహేష్, బోయిని శ్రీధర్, బండి శంకర్, అగ్గి ఓదెలు, బొయిని చంద్రయ్య బుర్ల రాజయ్య ఇరుగురాల సతీష్ రమేష్ సది, ఈర్ల అంజి, రాజయ్య, కొమురయ్య, వేముల సంపత్ , ఈర్లా సతీష్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలి

**- విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -11 అక్షరం న్యూస్:** అర్హులైన ప్రజలందరూ గృహ జ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో గృహజ్యోతి కాలంలో USC నెంబర్ వేసిన తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకం గృహ జ్యోతి అమలవుతుందని, అర్హత కలిగిన మిగిలిన తెల్ల రేషన్ కార్డుదారులు సైతం ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయంలో గానీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ కార్యాలయంలో తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని గృహ జ్యోతి సబ్సిడీ పొందాలని అన్నారు. ఎంపీడీవో, మున్సిపాలిటీ కార్పొరేషన్ కార్యాలయంలో తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంటు సర్వీస్ నెంబర్ నమోదు చేస్తే తమ ఫోన్ నెంబర్ కు ఓటిపి వస్తుందని, సదరు ఓటిపి కొట్టినట్లయితే, ప్రస్తుతం ఇచ్చిన విద్యుత్ బిల్లు కూడా జీరో బిల్లుగా మారుతుందని, మీకు సమీపంలోని ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసర్ లేదా సెక్షన్ ఏఈని సంప్రదించి జీరో బిల్లు పొందవచ్చని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి మామూలు బిల్లు వచ్చిన వారు తప్పకుండా ఎంపీడీవో, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించి జీరో బిల్ తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి వచ్చే గృహ జ్యోతి సబ్సిడీని ప్రతి ఒక్క అర్హులు వినియోగించుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించని వారు ఉన్నట్లయితే వెంటనే అసిస్టెంట్ ఇంజనీర్ కు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పొందాలని, సర్వీస్ బిల్ స్టాప్ అయినట్లయితే ఎంత డబ్బులు కట్టాలో చూసుకుని దానిలో కొంత భాగం చెల్లించినట్లయితే వారి సంబంధీకులు కొడుకులు, కూతుళ్లకు కొత్త సర్వీసులు ఇవ్వబడతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏ వినియోగదారుడు కూడా మీటర్ లేకుండా ఉండవద్దని అందరూ మీటర్లకు మీ సేవలో నమోదు చేసుకుంటే కొత్త కనెక్షన్లు ఇస్తామని తెలిపారు. దొంగతనంగా విద్యుత్తు వాడుతున్న వారిపై గతంలో నమోదు చేసిన కేసులు పెనాల్టీ వేశారని, వాటిలో కొంత భాగం చెల్లించిన కొత్త మీటర్కు డిపార్ట్మెంట్లో ఆదేశాల ప్రకారం మీ సేవలో డబ్బులు చెల్లించిన వారికి మీటర్ కనెక్షన్ ఇస్తామని తెలిపారు. వ్యవసాయ బావులకు కూడా కరెంట్ కనెక్షన్లు త్వరితగతిన ఇస్తామని ట్రాన్స్ ఫార్మర్ల పై ఉన్న వినియోగదారుల కన్నా అదనంగా లోడు వేసే వారు వెంటనే డబ్బులు చెల్లించితే వారికి సర్వీస్ నెంబర్లు ఇస్తామని, అవసరమైన అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. రైతులు వారి ట్రాన్స్ ఫార్మర్ పై అదనపు లోడు వేసే వారిని అడ్డుకోవాలని, అదనపు ట్రాన్స్ఫార్మర్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేవని అందరికీ నాణ్యమైన విద్యుత్తు అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ కు తెలియజేయాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్టిపిసిలు ముగిసిన 53వ జాతీయ భద్రత వారోత్సవాలు






**జ్యోతి నగర్ మార్చి11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** 53వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకలు ఎన్టిపిసి మిలీనియం హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్స్పెక్టర్ బి. రాజ గోపాల రావు రామగుండం తెలంగాణ ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు జనరల్ మేనేజర్ ఎస్ కే సాహ హాజరుకాగా ఫ్యాక్టరీస్ డైరెక్టర్లు, వై. గంగాధర్ రెడ్డి, నేతృత్వంలో మూడు భాషల్లో భద్రతా ప్రతిజ్ఞ పాటించడంతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బి. రాజ గోపాలరావు మాట్లాడుతూ భద్రతా విభాగం చేస్తున్న కృషిని అభినందిస్తూ ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని, సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరి జీవితంలో భద్రతకు ఉన్న ప్రాముఖ్యతను కూడా ఆయన ఎత్తిచూపారు. వివిధ పోటీలలో పాల్గొన్న ఉద్యోగులు, కాంట్రాక్టర్లు మరియు విద్యార్థులకు అవార్డుల పంపిణీ మరియు వారి చుట్టూ ఉన్న భద్రతను నిర్ధారించడానికి వారు చేసిన అభినందనీయమైన కృషితో కార్యక్రమం ముగిసింది. గత వారం రోజులుగా రామగుండం తెలంగాణ ప్లాంటులోలో జాతీయ భద్రతా వారోత్సవాలు నిర్వహించారు మరియు భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టారు. టౌన్షిప్ పాఠశాలలకు చెందిన సుమారు 2000 మంది విద్యార్థులు డ్రాయింగ్ పోటీలో పాల్గొన్నారు. సీఐఎస్ఎఫ్, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు క్విజ్, వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించారు.వారం రోజుల వేడుకలో ప్లకార్డు ప్రదర్శన, సేఫ్టీ ఎమర్జెన్సీ నంబర్లతో కూడిన స్టిక్కర్లు, భద్రతపై అవగాహన కోసం మెగా ర్యాలీలు మరియు రక్తదాన శిబిరం వంటి అనేక ప్రచారాలు కూడా జరిగాయి. కార్యక్రమంలో అన్ని జీఎంలు, హెచ్ఓడీలు, యూనియన్ మరియు అసోసియేషన్ల ప్రతినిధులు, కాంట్రాక్టర్లు, సీనియర్ ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# దిగాలు పడకండి సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటాం



**- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 11 అక్షరం న్యూస్:** రైతులు దిగాలు చెందాల్సిన అవసరం లేదని సాగునీరు పూర్తి స్థాయిలో అందిస్తామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కలిసి డి 83 కాల్వ నుండి ఎల్ 31 కు సాగునీరు విడుదల చేయాలని రైతులు మంత్రిని కోరారు. దీంతో మంత్రి అప్పటికప్పుడు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ కి, ఎస్సీ ఇరిగేషన్ కు ఫోన్ ద్వారా సాగునీరు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని ఆదేశించారు. మంథని నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే జూలపల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి దేవాలయం వరకు రోడ్డును వెడల్పు చేయాలని వైనాల రాజు మంత్రిని కోరారు. జూలపల్లి గ్రామానికి అభివృద్ధి నిధులు విడుదల చేయాలని వైనాల రాజు మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతానని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన ఆర్ జి త్రీ ద్వారా జూలపల్లి గ్రామానికి సింగరేణి నిధులు విడుదలయ్యేలా చూడాలని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసిన వారిలో వైనాల రాజు, భూస తిరుపతి మారబోయిన ముత్యాలు, భాస్కర్ రెడ్డి, బొజ్జ సతీష్ మాతంగి సదానందం, ఇర్గురాల్ల కుమార్, చిక్కుల శ్రీనివాస్, కొమ్ము గోపాల్, మిడిదొడ్డి విజయసాగర్ ఎలాబోయిన తిరుపతి, ఎలబోయిన రాములు, తాజుద్దీన్, కటికి రెడ్డి తిరుపతిలో పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలోనే దళితులపై దాడులు అధికం

**- మణిపూర్ ఘటన బీజేపీ నిరంకుశ పాలనకు తార్కాణం**

**- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 11(అక్షరం న్యూస్):** బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉత్తరభారత దేశంలో దళితులపై దాడులు అధికమయ్యాయని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని ముల్కనూర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజల జీవనం దుర్భరమైందన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ధ్వంసం చేస్తూ మనుస్మృతినే రాజ్యాంగంగా మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్ లో జరిగిన ఘటన బిజెపి నిరంకుశ పాలనకు తార్కాణమని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దళితులపైన దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వానికి దళిత బహుజనులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు తో బుద్ధి చెప్పాలని కోరారు. ఇటీవల కర్ణాటక సీనియర్ నేత ఎంపీ అనంత హెగ్డే రాజ్యాంగంపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ బొల్లంపల్లి రాజు, కో కన్వీనర్ కొమ్ముల రవీందర్, అంబాల రాజ్ కుమార్,కొయ్యడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలి...





- నిర్మాణం మధ్యలో నిలుపుదల చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీ పూర్తి చేయాలి...
- ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలి...
- సిపిఎం,బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన, మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద ధర్నా ...

**ఖమ్మం/ వైరా మార్చి 11 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలో పెంచిన ఇంటి పన్నులు భారం తగ్గించాలి, నిర్మాణం మధ్యలో నిలుపుదల చేసిన సిసి రోడ్లు డ్రైనేజీ పూర్తి చేయాలి,ఎల్ ఆర్ ఎస్ ఉచితం గా చేయాలి అని తెల్ల రేషన్ కార్డులు లేని పేద మధ్యతరగతి కుటుంబాలకు రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్తు పథకం వర్తింప చేయాలి అని డిమాండ్ చేస్తూ సిపిఎం, బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు నుంచి ప్రదర్శన నిర్వహించి మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీ పరిధిలో లేని విధంగా వైరా మున్సిపాలిటీ లో ఇంటి పన్నులు భారీగా పెంచి బలవంతం గా వసూలు చేయడం సరికాదని అన్నారు, రెండు గదులు రెకులు ఇంటికి వేలాది రూపాయలు వసూలు చేయడం మున్సిపాలిటీ పాలకవర్గం తో చర్చ లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం భవన్ యాప్ ద్వారా ఇంటి పన్నులు నిర్ణయం చేయడం వల్ల అధిక భారం పడిన ప్రజలు వందలాదిమంది రోజు మునిసిపాలిటీ, చైర్మన్, కమీషనర్, అధికారులు దగ్గర కు వచ్చి విని విచ్చిన మా చేతుల్లో లేదు అని పన్నులు వసూలు చేయడం సరికాదని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు భారం తగ్గించే వరకు ఉద్యమం కొనసాగుతుందని ప్రజలు స్వచ్ఛందంగా పోరాటం లో కలిసి రావాలని బొంతు రాంబాబు, కట్టా కృష్ణార్జునరావు ముళ్ళపాటి సీతారాములు పిలుపు నిచ్చారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో శాసనసభ ఎన్నికలు ముందు నిర్మాణం చేపట్టి మధ్యలో నిలుపుదల చేసిన సిసి రోడ్లు డ్రైనేజీ పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు, ఉన్న రోడ్డు తొవి కంకర రాళ్ళ పోయడం వల్ల ప్రజలు నడవలేని స్థితి ఏర్పడింది అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ప్రకారం ఎల్ ఆర్ ఎస్ ఉచితం గా చేయాలి అని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు తెల్ల రేషన్ కార్డ్ లేనివారికి వర్తింపజేయాలని కోరారు. మున్సిపాలిటీ పాలకవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఇంటి పన్నులు రివైజ్ చేస్తాం..

**కమీషనర్ వేణు హామీ...**

వైరా మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద సిపిఎం, బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ప్రజలు ఆందోళన చేయడంతో విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ కమీషనర్ వేణు ధర్నా వద్ద కు వచ్చి పాలక వర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత ఇంటి పన్నులు రివైజ్ చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు , వనమా విశ్వేశ్వర రావు,పవిత్ర కుమారి, తడికమల్ల నాగేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మాదినెని ప్రసాద్ , సిపిఎం పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా మణి, చింతనిప్పు చలపతిరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న ఎన్టిపిసిహెచ్‌పి ఆపరేషన్ కార్మికులు...

- సూర్యతేజ కాంట్రాక్టర్‌పై చర్యలకు జేఏసీ డిమాండ్



**జ్యోతి నగర్ మార్చ్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్‌పిసిసిహెచ్ పి ప్యాకేజ్ ఫోర్ షిఫ్ట్ ఆపరేషన్లో పనిచేస్తున్న 80 మంది కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్ అయినా సూర్య తేజ అనే కాంట్రాక్టర్ ఇప్పటివరకు వేతనాలుఇవ్వకుండా కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ సోమవారం కాంట్రాక్టు కార్మికులు నిరసనకు దిగారు. తమకు వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కార్మికులకు మద్దతుగా నిలిచారు. మూడు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుంది అంతేకాకుండా కార్మికులకు గత కొన్ని సంవత్సరాలుగా పొందుతున్నటువంటి అలవెన్స్ ల నుండి ఒక్కొక్క కార్మికునికి 2000 నుండి 3000 వరకు కట్ చేసి అలవెన్సులు వేస్తున్నారనీ జేఏసీ నాయకులు తెలిపారు. వారు చెప్పిన ప్రకారం పండగ సెలవులు కూడా డ్యూటీ చేసినా కూడా సింగిల్ మాస్టర్ ఇస్తున్నారు అంతే కాకుండా ఇంకా అనేక సమస్యల తోటి కార్మికుల ఇబ్బందులకు గురి చేస్తున్నారు అలాగే గతంలో ఉన్నటువంటి సాయి కన్స్ట్రక్షన్ అనే కాంట్రాక్టర్ కూడా గతంలో జరిగినటువంటి అగ్రిమెంట్లు అనగా 22 అగ్రిమెంట్ ప్రకారం నెలకు 1020 రూపాయలు మరియు నైట్ డ్యూటీలో 40 రూపాయలు మొత్తం 18 నెలల ఏరియల్సు ఇవ్వవలసి ఉండగా 11 నెలలు ఇచ్చి ఇంకా ఏడు నెలలది ఇప్పటివరకు ఇవ్వడం లేదు అలాగే ఏడు రోజుల వేతనములు కూడా ఇవ్వవలసి ఉన్నది ఇట్టి విషయంలో గత రెండు మూడు నెలల నుండి యాజమాన్యం వద్దకు వెళ్లి అనేకమార్లు మాట్లాడి వినతి పత్రం ద్వారా కూడా తెలియజేశాము ఏజీఎం డీజీఎం కూడా ఇప్పిస్తామని చెబుతున్నారు కానీ ఇప్పటివరకు అవి ఏమి ఒక్క రూపాయి కూడా ఇప్పించలేదు స్థానిక కాంట్రాక్టర్లు కూడా పిలిపించి పేమెంట్లు ఇప్పించే పరిస్థితి కూడా లేదు మరియు సాయి కన్స్ట్రక్షన్ అక్టోబర్ నవంబర్ మరియు డిసెంబర్ నెలలో కట్టవలసిన పిఎఫ్ ఇంతవరకు జమ చేయలేదు ఈరోజు ప్యాకేజ్ ఫోర్ ఆపరేషన్ కార్మికులందరూ ఉదయం మొదటి షిఫ్ట్ నుండి వారి యొక్క సమస్యల పరిష్కారం వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిరసనకు దిగి హాజరు కాలేదు అయినప్పటికీ యాజమాన్యం నుండి గాని కాంట్రాక్టర్ నుండి గాని ఎలాంటి స్పందన రాలేదు సెకండ్ షిఫ్ట్ కూడా డ్యూటీకి వెళ్లకుండా నిరసన తెలియజేస్తున్నారు అలాగే నైట్ షిఫ్ట్ కూడా కార్మికులు వారి నిరసన తెలియజేస్తారు ఇలాగే మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తెలియజేస్తాము మిగతా సిహెచ్ పి లో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులను కూడా మద్దతు తీసుకొని రేపు పెద్ద ఎత్తున కార్యక్రమం చేయాలని కార్మికులు కార్మిక సంఘాలు నిర్ణయించుకోవడం జరిగింది కావున ఇప్పటికైనా ఎన్టిపిసి యాజమాన్యం స్పందించి వీరి యొక్క సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో 100 మంది కార్మికులతో పాటు జాయింట్ యాక్షన్ కమిటీ నుండి అన్ని సంఘాలు హాజరై మద్దతు తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు టి శ్రీనివాస్ చిలుక శంకర్ ఆర్ లక్ష్మణ్ రాధరపు రాజ మల్లయ్య ఇజ్జగిరి భూమయ్య జి లక్ష్మారెడ్డి డి సత్యం ఏ శ్రీనివాస్ చింతల సత్యం తో పాటు కార్మికులు పాల్గొన్నారు..

# లక్ష్మీపురంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ స్వశక్తి రుణాలపై అవగాహన సదస్సు





**జ్యోతి నగర్ మార్చ్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రభుత్వ సంస్థ వారి ఆధ్వర్యంలో కందుల మల్లయ్య మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో స్థానిక 14వ డివిజన్ లక్ష్మీపురం కమ్యూనిటీ భవన్లో మాజీ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ నేతృత్వంలో అసంఘటిత సూక్ష్మ వ్యాపార రుణాలపై అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ముందుగా లక్ష్మీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాలను ప్రారంభించినారు.ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దాసరి స్వప్న మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ పెద్దపెల్లి జిల్లా రిసోర్స్ పర్సన్ రామకృష్ణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం (పి. ఏం. ఎఫ్. ఏం. యి.) యొక్క ఉద్దేశాలను వివరించినారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి చిరు వ్యాపారాలకు ప్రాసెసింగ్ కు సంబంధించిన కుటీర పరిశ్రమలకు రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఆ తర్వాత అధికారులు ప్రభుత్వ రుణాలు ఏ విధంగా అందజేస్తారో అన్ని వివరంగా వివరించినారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఈఓ పారిజాతం మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థ నుండి రుణాలు మంజూరు చేయడానికి అధికారులు పెద్దపెల్లి జిల్లా ఆఫీస్ నుంచి మనకోసం వచ్చారని ప్రతి ఒక్క మహిళ ఈ రుణాలు పొంది ఉపాధి పొందాలని , ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. మాజీ కార్పొరేటర్ కందుల సతీష్ స్వరూప సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడినారు. పదవిలో ఉన్నా లేకున్నా నిరంతరం మన డివిజన్ కోసం అహర్నిశలు కష్టపడుతూ మన ప్రజలకు ఏదో విధంగా ఆర్థిక కల్పన, ఉపాధి మార్గాలు కల్పించాలనేదే నా ధ్యేయమని ఆయన అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ స్థానిక ప్రజల కోసం నాన్నగారి పేరున పెట్టిన కందుల మల్లయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రభుత్వం అందించే పరికరాలు పిండి గిర్ని, మసాలా గీర్ని మొదలైన పరికరాలు చూపించి అవగాహన కల్పించారు. ఆ తర్వాత ప్రేమ విందు ప్రారంభించి 300 మందికి పైగా స్థానిక ప్రజలకు భోజనం వడ్డించినారు. దాసరి స్వప్న మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు రామకృష్ణ, డి ఆర్ పి, ఆకాష్ ఎస్పీ ఎమ్ యు మేనేజర్, తేజ ఎస్పీ ఎమ్ యు టెక్నికల్ మేనేజర్, నాగరాజు ఆర్కే ఆగ్రో ఏజెన్సీస్ చైర్మన్, సాయినాథ్ ఎస్ ఎన్ ఏ టీం లీడర్, వెంకటేష్ ఎస్ఎన్ఏ టీం, ఆర్పిలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు స్థానిక దెబ్బట మల్లేష్, కన్నూరి శంకర్, కందుల కొమరయ్య, ఆముదల శ్రీనివాస్ స్థానికులు పాల్గొన్నారు.



## డిస్పెన్సరిలో పియంఇ సేవలు ప్రారంభం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 11 అక్షరం న్యూస్:** రామగుండం3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు చెందిన ఉద్యోగులు తమ పి.యం.ఇ పరీక్షల కొరకు 8 ఇంక్లైన్ కాలని డిస్పెన్సరికి వెళ్లవలసి వచ్చేది. వారి ఇబ్బందులను గుర్తించిన సింగరేణి యాజమాన్యం సెంటినరికాలని డిస్పెన్సరి లోనే పి.యం.ఇ సేవలు ప్రారంభించింది. సోమవారం ఆర్.జీ- 3 జి .యం ఎన్. సుధాకరరావు పి.యం.ఇ కేంద్రాన్ని, ల్యాబ్ లో అప్ గ్రేడ్ చేసిన సేవలను, కొత్త పరికరాలను ప్రారంభించారు. మొబైల్ మెడికల్ కాంపులలో ఉపయోగపడే బ్లడ్ సెల్ కౌంటర్, ఇసిజి మెషిన్, సెంట్రిఫ్యూజ్, స్పైరోమీటర్, డిజిటల్ బిపి పరికరం మొదలయిన వాటిని జియం ప్రారంభించారు. వీటి ఖరీదు సుమారు 5 లక్షల రూపాయలు. ఈ కార్యక్రమానికి జి.యం ఏ.పి.ఏ కే.వెంకటేశ్వర్లు గౌరవ అతిథి గా హాజరయ్యారు. జి.యం లు మాట్లాడుతూ 'పి.యం.ఇ ' కొరకు రోడ్డు మార్గం లో 5 కిమీ వరకు వెళ్లడం లో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ఈ డిస్పెన్సరి లోనే పీరియాడికల్ మెడికల్ పరీక్ష జరిపే ఏర్పాట్లు చేసాము. మొబైల్ వైద్యశిబిరాలు పరిసర గ్రామాల్లో నిర్వహించేందుకు అవసరమైన అధునాతన లేబ్ పరికరాలను కూడ సోమవారం ప్రారంభించుకున్నాం. ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి కట్టుబడి ఉంది' అని అన్నారు. ఈ కార్యక్రమము లో డి.వై. సి.ఎం. ఒ. డాక్టర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్, ఎ. ఐ.టి. యు.సి. డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వి.రావు, ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకట రమణ, ప్రాజెక్ట్ అధికారి ఎన్. రాధాకృష్ణ, సివిల్ డి.జీ.ఎం పద్మారాజు, మెడికల్ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డి. వై.పి. ఎం కే. మారుతి, ఒ .సి-1 పర్యావరణ అధికారి కిషన్, ఎ. ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మా భూమిని మాకు ఇప్పించండి సారు...

- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బాధితురాలు...



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 11/అక్షరం న్యూస్:** కొంతమంది అన్యాయంగా తన భూమిని కబ్జా చేసి ఏం చక్క నిర్మాణం చేశారని,తన భూమిని తనకు ఇప్పించాలంటూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్కు సోమవారం నాడు ఓ బాధితురాలు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాధితురాలు చింతకుంట్ల కాంతమ్మ మాట్లాడుతూ... 1965 సం.లో చింతకుంట్ల ముత్తయ్య పేరుమీద కేసముద్రం విలేజ్ గ్రామపంచాయతీ పరిధిలో గల సర్వే నెంబర్ 262/ 30లో ఎకరం 28 గుంటల వ్యవసాయ భూమి ఉండేదని తెలిపారు.ఇట్టి భూమి తన మామయ్య చింతకుంట్ల ముత్తయ్య మరణానంతరం తన పెద్ద కుమారుడైన లచ్చయ్య పేరిట రెవెన్యూ రికార్డుల్లో నమోదైందన్నారు.లచ్చయ్య మరనంతరం లచ్చయ్య భార్య శాంతమ్మ పేరిట 2012 వరకు పహానిల్లో ఉందని తెలిపారు.తమ అవసరాల నిమిత్తం ఇట్టి భూమిలో కొంత వివిధ వ్యక్తులకు ఇళ్ల స్థలాల కింద విక్రయించామని పేర్కొన్నారు.అమ్మిన భూమిలో ఇంకా రెండు గుంటల స్థలం మిగిలి ఉందని ఈ స్థలాన్ని ఎవరికి విక్రయించలేదని తెలిపారు.ఈ రెండు గుంటల భూమిని కేసముద్రం విలేజ్ ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నా భూమిలో నిర్మాణాలు చేపట్టడానికి మీరెవరిని నిలదీస్తే చంపుతామంటూ బెదిరిస్తున్నారని తెలిపారు.తన భూమిని కబ్జా చేశారని పలుమార్లు మండల రెవెన్యూ అధికారుల వద్ద మొరపెట్టుకున్న ఫలితం లేదని దిగ్భ్రాంతికి గురయ్యారు.కబ్జాకోరులకు రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తూ తమను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు ఉండబడిన ఆ రెండు గుంటల భూమిలో కాస్త కబ్జాకోరులు అక్రమంగా చొరబడి నిర్మాణాలు చేపడుతున్నారంటూ బోరున విలపించారు.ఆ ఉన్న రెండు గుంటల భూమి తమకు దక్కకపోతే ఆత్మహత్య శరణ్యమని,తమ భూమిని తమకు ఇప్పించాలంటూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా ఆమె వేడుకున్నారు...

## సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన చైర్మన్ ను వెంటనే అరెస్టు చేయాలి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 11 :** సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్ బి ఐ చైర్మన్ ను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక రఘునాథపల్లి మండల సెంటర్లో ఉన్న ఎస్ బి ఐ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల బండ్ల వివరాలను బహిర్గతం చేయకుండా మోడీ( బిజెపి) ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్ బిఐ చైర్మన్ అరెస్టు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, మైలారం వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ మండల సెక్రెటరీ పొదల లవకుమార్, ఆరూరి లక్ష్మయ్య ,శంకరయ్య, మల్లయ్య,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రాంబాబు నాయక్..

- బిఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బాణోత్ రాంబాబు నాయక్ ను ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**ఖమ్మం తల్లాడ మార్చి 11 (అక్షరం న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బిఎస్పీ వైరా నియోజకవర్గ ఇంఛార్జి, వైరా పట్టణానికి చెందిన ఉన్నత విద్యావంతులు, సాఫ్ట్వేర్ ఇంజనీర్ బాణోతు రాంబాబు నాయక్ ను ఆదివారం సాయంత్రం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నియమించారు.

ఈ సందర్భంగా బాణోత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ... మంచి వ్యక్తిత్వం, విద్య, సేవా దృక్పథం, మహనీయుల చరిత్ర ఆధారంగా పనిచేసే వ్యక్తులకు బిఎస్పీలో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీతో బీఆర్ఎస్ పొత్తులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరావు గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటుచేసి బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. అదేవిదంగా గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. బీఎస్పీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ టిఆర్ఎస్ తరఫున పోటీచేస్తున్న నామా నాగేశ్వరావును గెలిపించి కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన రాంబాబు నాయక్ ను జిల్లా నాయకులు బానోత్ రజినీ బాయి, మంజుల, వైరా నియోజకవర్గ నాయకులు నల్లగట్ల ప్రవీణ్, మహేష్, వాసు, ఆదినారాయణ, కృష్ణార్జున తదితరులు అభినందించారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- పంచాయతి కార్మికులను పర్మినెట్ ఉద్యోగులుగా గుర్తించాలి.
- పంచాయతీ కార్మికులు నిరసన.



**ఖమ్మం/వైరా మార్చి 11 (అక్షరంన్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలో గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న వర్కర్స్ కు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని పంచాయతీ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో వర్కర్లుగా పనిచేస్తున్న తమకు ఆరు నెలలుగా వేతనాలు అందటం లేదని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని అన్నారు. గ్రామపంచాయతీలో నిధులు లేక జీతాలు ఇవ్వడం లేదని అన్నారు ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి పంచాయతీ కార్మికులకు వేతనాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు నాబార్డ్ కృషి

- నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 11(అక్షరం న్యూస్):** గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు నాబార్డ్ కృషి చేస్తుందని ఏజీఎం చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని ముల్కనూర్ లో నాబార్డ్, స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు 15 రోజుల ఉచిత మగ్గం వర్క్ శిక్షణ పూర్తయిన సందర్భంగా వారికి సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మగ్గం వర్క్ శిక్షణ పొందిన మహిళలు తొందరగా యూనిట్లను ఏర్పాటు చేసుకొని బ్యాంకు ద్వారా రుణాలను పొందాలని సూచించారు. మహిళలు ఆన్లైన్ బిజినెస్ కు ఎక్కువగా మక్కువ చూపాలని, దానికి అనుగుణంగా మరికొంత కాలం శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా ప్రగతి పథంలో తీసుకురావడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని స్పందన సేవ సొసైటీ సీఈవో శోభారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ నాగరాజు, శిక్షకులు వాణి, సోని, కోఆర్డినేటర్ గౌతమి, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు పాల్గొన్నారు.

# ఎందరో అభాగ్యులకు అండగా వైరా లయన్స్ క్లబ్

- ఎన్నారై ఫౌండర్ బాబా బయ్యన్న ..
- సేవే లక్ష్యంగా ముందడుగు వేస్తుందని ప్రశంసలు.










**ఖమ్మం/ వైరా మార్చి 11 (అక్షరంన్యూస్):** సమాజంలో ఎంతో మంది దారిథ్యానికి దిగువున జీవన కొనసాగిస్తున్నారని ఎందరో అభాగ్యులు అండగా నిలుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వైరా లయన్స్ క్లబ్ ప్రజాదరణ పొందుతుందని ఎన్నారై ఫౌండేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ బాబు బయన్న పేర్కొన్నారు వైరా లోని నిమిషాంబిక కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన

రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగిన లగడపాటి రీజన్ మీట్ లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు అట్టడుగున నిరుపేదలకు విశిష్ట సేవలందించి వారిని సమాజంలో గుర్తింపు తీసుకోరాడానికి వైరా లయన్స్ క్లబ్బులు అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు నిరుపేదలకు రోగులకు విద్యార్థులకు వికలాంగులకు కంటి చూపు కోల్పోయిన వారికి పలు రీతిలో లయన్స్ క్లబ్ సేవలందిస్తుందని ఎంతోమందికి తోడ్పాటు అందిస్తుందని ఆయన అన్నారు. అనంతరం జిల్లా 320 ఈ గవర్నర్ శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోనే వైరా లయన్స్ క్లబ్ వివిధ రకాల సేవలు అందించి గత 15 సంవత్సరాలుగా అంతర్జాతీయ స్థాయిలో కూడా మనల్ని పొంది ఎన్నో అవార్డులు అందుకుందని అన్నారు. గాట్ అ%శీ%బాసిడర్ డాక్టర్ కాపామురళీకృష్ణ వైస్ డిస్టిక్ గవర్నర్ టు నంబూరి మధుసూదన్ రావు లు మాట్లాడుతూ పుతుంబాక కృష్ణమూర్తి స్థాపించినాటి నుండి ఈనాటి వరకు గత 15 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు పర్మినెంట్ ప్రాజెక్టులుక్లబ్ చేపట్టిందని అన్నారు విద్యార్థులకు చేయూత నిచ్చి వారిని వారిని జీవితాలు స్థిరపడేట్టు చేసిందని క్లబ్ ద్వారా సేవలందు కున్న విద్యార్థులు మరలా వారు ఇంకొకరు సేవ చేయడానికి వీలు కల్పించామని అన్నారు. సేవా కార్యక్రమాలో సమాజం సేవలు అ%శీ%దించే సంస్థ ఏదైనా ఉందంటే అది ఒక లయన్స్ క్లబ్ ప్లాట్ ఫామ్ మాత్రమేనని వారు పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా చేసిన అధ్యక్షులు అందరూ మంచిగా పనిచేసే సేవలందించారని వారన్నారు. గత మూడు సంవత్సరాలుగా అనేకమందికి జీవనోపాధి కల్పించడానికి కుట్టు మిషన్లు అందిస్తున్నామని విద్యార్థులకు లాప్టాప్ లు రాయతీతో అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మనిషి సమాజంలో ఏదో ఒక సేవ చేసినప్పుడే తృప్తి కలుగుతోందని పేద ప్రజలకు సహాయం చేసేందుకు

ప్రతి ముందుకు రావాలని సూచించారు. రీజియన్ మీట్ లో ముఖ్య అతిథి చేతులు మీదుగా నిరుపేద మహిళలకు 5 కుట్టు మిషన్లు రెండు తోపుడుబండ్లను అందించారు అనంతరం జిల్లాలను 9 క్లబ్బులు ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ బ్యానర్ ప్రజెంటేషన్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించి ముఖ్య అతిథులు పరిశీలించారు క్లబ్బుల అవార్డులను క్లబ్బులకు మేమేంటో లను రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు చేతుల మీదుగా అందించారు. లగడపాటి ప్రభాకర్ రావు దంపతులను ఘనంగా సన్మానించారు రీజియన్ మీట్ త్రీ కార్యక్రమంలో జిల్లా గాట్ అంబాసిడర్లు డాక్టర్ యానాల మోహన్ రెడ్డి దారా కృష్ణారావు మోత్కూరి మురళీధర్ రావు యాచవరపు రంగారెడ్డి రీజియన్ మీట్ కోఆర్డినేటర్ జిఎంటి ఉంద్రు శ్యాంబాబు జిల్లా సెక్రెటరీ సాతులూరి సత్యనారాయణ సతీష్ కుమార్ కోడె కొమ్మినేని భారతి జీఎస్టీ కోఆర్డినేటర్ జెల్ల దశరథ్ జీఈటి కోఆర్డినేటర్ శివ శంకర్ సింహాద్రి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావ్ గ్రేట్ విజన్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత జోన్ లో ఉన్న 9 క్లబ్బుల సభ్యులు బాధ్యులు జోన్ చైర్మన్లు రీజియన్ సెక్రెటరీ ఏడు నూతల బుచ్చి రామారావు వనమా విశ్వేశ్వరరావు నూకల శ్రీనివాసరావు కొత్త వెంకటేశ్వరరావు పులి కృష్ణార్జున రావు నాగమల్లేశ్వరి నాగేశ్వరరావు గద్దె నీరజ చింతలపూడి వెంకటేశ్వరరావు రాయపూడి వెంకటేష్ మరికంటి గోపాల్ మరికంటి శివ అబ్బూరిరమేష్ డాక్టర్ కోటయ్య మాదినేని దుర్గాప్రసాద్ ఏపూరి రాజారావు తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ రాయి డాక్టర్ కాప చంద్రకళ వైరా లయన్స్ క్లబ్ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గోదావర్రి..!

- గోదావరిలో కలుస్తున్న సింగరేణి బూడిద చెత్తాచెదారం
- కలుషితమవుతున్న గోదావరి నది
- పట్టించుకోని సింగరేణి ఆర్జీవన్ అధికారులు
- బూడిద నీటిలో కలవడం వల్ల గత కొన్నేళ్లుగా కార్మిక కుటుంబాలకు బురద నీరు
- పవిత్ర గోదావరిలో స్నానాలు చేయడానికి దిగితే బూడిద బురద నీళ్లే దర్శనం
- స్నానం చేసిన వారికి దురదలు స్కిన్ ఎలర్జీ
- పట్టించుకోని కాలుష్య నియంత్రణ అధికారులు
- బూడిద చెత్తను తొలగించి గ్రీనరీగా మార్చండి







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 11/అక్షరం న్యూస్:** సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా పవిత్ర పుణ్య నది గోదావరి కలుషితమవుతుంది. గోదావరి నది సమీపంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద గత కొన్నేళ్లుగా సింగరేణి యాజమాన్యం బూడిద నిక్షేపాలను సింగరేణి కాలనీలలోని చెత్తాచెదారాన్ని గోదావరి నది తీరానికి తరలిస్తూ హిందూ స్మశాన వాటికలో పోయడం వల్ల గాలివీచినప్పుడల్లా బూడిద చెత్తాచెదారం గోదావరి నదిలో కలుస్తూ కలుషితమవుతుంది. బూడిదంత గోదావరి నదిలో పేరుకుపోవడంతో నదిలో స్నానాలు ఆచరించే భక్తులకు బురద నీరును తేలడంతో అందులో స్నానాల చేసిన వారికి చర్మ సంబంధిత వ్యాధులు స్కిన్ ఎలర్జీ దగ్గు దగ్గు ఆస్తమా లాంటి రోగాల బారిన పడుతున్నారు. కలుషితమవుతున్న గోదావరి నదిపై అక్షరం దినపత్రిక వాస్తవ కథనాలతో వార్తలను ప్రచురించిన విషయం విధితమే. గోదావరి అది కాలుష్యాన్ని కి సంబంధించి గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గోదావరి కాలుష్యం పై సీరియస్ గా స్పందించి వెంటనే కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమావేశమై గోదావరి నదిని సస్యశ్యామలం చేయాలని కాలుష్యం కోరల్లో చిక్కుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్పందించిన అధికార యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టింది. మళ్లీ కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ రావడంతో సమస్య మళ్ళీ జటిలంగా మారింది మళ్లీ గోదావరి నది కాలుష్యం కూరల్లో చిక్కుకుంది. ఇటీవల సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా బూడిద చెత్తాచెదరం గాలికి ఎగిరి భక్తులపై పడడంతో చాలా ఇబ్బందులకు గురయ్యారు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు వేలాదిగా వచ్చి గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించడం వల్ల బూడిద మీరు పైకి తేలడంతో స్నానాలకు ఇబ్బందికరంగా తయారైంది. సింగరేణి కార్మికులకు కూడా ఇదే నీరు సరఫరా కావడంతో కార్మికుల నల్లాల నుంచి బూడిద నీరు మురికి నీరు రావడంతో కార్మికులు కార్మిక వర్గం ఆందోళన చేపట్టింది. ఈ అంశాన్ని వెంటనే పరిష్కరించాలని కార్మిక సంఘాల నాయకులు కూడా ఆందోళనలు నిర్వహిస్తున్నారు అయినా కానీ సింగరేణి ఆర్జీవన్ అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం గమనార్హం.

ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ హిందూ స్మశాన వాటిక చెత్తాచెదారం బూడిదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని బూడిద చెత్తాచెదారం గోదావరిలో కలుస్తూ కలుషితమవుతుందని ఎన్నో పోరాటాలు చేసిన వినతి పత్రాలు సమర్పించిన సింగరేణి యాజమాన్యం సిఎన్ఎండి స్పందించకపోవడంతో సమస్య తీవ్రత ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాగా మారింది. ఆర్జి వన్ లోని 18 మెగావాట్ల పవర్ హౌస్ నడిచిన సమయంలో అందులో నుండి వెలువడిన బూడిద నీరు గోదావరిలో కలుస్తుండడం వల్ల అప్పుడు కూడా కార్మిక సంఘాలు ఆందోళన కొనసాగించాయి 18 మెగావాట్ల పవర్ హౌస్ ప్లాంట్ నష్టాలతో నడవడంతో సింగరేణి యాజమాన్యం దానిని మూసివేసింది అందులో ఉన్న బూడిదను గోదావరి నది ప్రాంత సమీపంలో డంపు చేయడంతో గాలివీచినప్పుడల్లా బూడిద ఎగిరి పడుతూ గోదావరిలో కలవడం వల్ల గోదావరి నది కలుషితమవుతుంది. గత కొన్ని ఏళ్లుగా బూడిద నిలువలను చెత్తాచెదారాన్ని గోదావరి నది సమీపంలో నుండి తొలగించాలని ఎన్నో విజ్ఞప్తులు వినతి పత్రాలు అందజేసిన యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

సి ఎస్ ఆర్ నిధులతో సింగరేణి కార్మిక వార్డు లను కాలనీలను శుభ్రం చేస్తూ చెత్తను తొలగిస్తున్నామని సంక్షేమ అభివృద్ధి పనులను చేపడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా సింగరేణి ఆర్ జీవన్ అధికారులు గోదావరి నది పరివాహక ప్రాంతంలో సమ్మక్క సారలమ్మ గద్దెల సమీపంలో ఉన్న బూడిద నిలువలను చెత్తాచెదారాన్ని ఎందుకు తొలగించడం లేదని వాటిని అక్కడ నుండి తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచి చెట్లను నాటడం మొక్కలు నాటడం లో ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని వాదనలు వినిపిస్తున్నాయి. పచ్చదనం పర్యావరణం కాపాడిన వారవుతారని సింగరేణి ఆర్ జీవన్ జీఎం ఇప్పటికైనా స్పందించి బూడిద నిలువలను చెత్తాచెదారాన్ని తొలగించేందుకు చర్యలు చేపడితే ఆ ప్రాంతం అంతా ఆహ్లాదకరంగా ఉంటుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దే గోదావరి నది సమీపంలో బూడిద నిలువలు చెత్తాచెదారాన్ని వెంటనే స్పందించి వాటిని అక్కడి నుండి తొలగించే చర్యలు చేపట్టాలని జియం ను కార్మిక వర్గం సింగరేణి కార్మిక సంఘాలు కోరుతున్నాయి. బూడిద చెత్తను ను తీసుకెళ్ళేందుకు ముందుకు వస్తున్న కొందరిని సింగరేణి ఎస్ అండ్ పిసి అధికారులు నివారించడం వారికి అనుమతులు ఇస్తూ అడ్డుకుంటూ మరింత కాలుష్యాన్ని పెంచి పోషిస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సింగరేణి కి సంబంధించిన బూడిదైనా చెత్తయిన తీసివేయాలంటే సింగరేణి సి అండ్ ఎండి సింగరేణి జిఎం ల అనుమతి ఉండాల్సిందేనని లేకుంటే చెత్త కానీ బూడిద గాని తొలగించేందుకు వీలు లేదని ఎస్ ఎన్ పి సి అధికారులు తెగేసి చెబుతూ మొండిగా వాదనకు దిగుతున్నారనే విమర్శలు ఉన్నాయి. విలువైన సింగరేణి స్థలాలను ఆస్తులను అక్రమార్కులు ఆక్రమించి పోచమ్మ మైదానం ఆవరణలో పెద్దపెద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే పట్టించుకోని సింగరేణి యాజమాన్యం బూడిదలు తరలించడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వాదన కార్మిక వర్గంలో వ్యక్తం అవుతుంది. ప్రతి చిన్న విషయాన్ని స్పందించి వెంటనే చర్యలు చేపట్టకుండా సింగరేణి యాజమాన్యం తాత్సారం ఎందుకు చేస్తుందని కార్మిక సంఘాలు అంటున్నాయి. గోదావరి నది బూడిద చెత్తచెదారంతో కలుషితమవుతుందన్న విషయం లో ఎన్టిపిసి లోని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను సంప్రదించగా వారు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం ఎప్పుడైనా టూర్ ప్రోగ్రాం అంటూ తిరుగుతుంటారని కార్యాలయ సిబ్బంది పేర్కొంటున్నారు. బూడిద చెత్తాచెదారంతో గోదావరి కలుషితం అవుతుందన్న వివరాల కోసం అక్షరం ప్రతినిధి సంబంధిత కాలుష్య నియంత్రణ మండలి అధికారుల కు ఫోన్ చేసిన అధికారులు ఫోన్ కాల్ కూడా స్పందించడం లేదు కాలుష్య నియంత్రణ మండలి సంబంధిత అధికారులే నిర్లక్ష్యంతో ఉన్న కారణంగా సింగరేణి ఆర్జీ వన్ యాజమాన్యం ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నది. ఇప్పటికైనా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్పందించి ఆర్ జి వన్ జీఎం అధికార యంత్రంగానికి గోదావరి నది సమీపంలోని బూడిద చెత్తాచెదారాలు యుద్ధ ప్రాతిపదికన తొలగించేందుకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తే గోదావరి నది సమీపంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద భక్తులకు సౌకర్యాలు ప్రశాంతంగా ఉంటుందని ఆలోచించి చర్యలు చేపట్టాలని కార్మిక సంఘాలు కార్మిక వర్గం కోరుతుంది. బూడిద చెత్తాచెదారాన్ని తొలగించి ఆ ప్రాంతంలో తుమ్మ పొదలను తొలగించి లక్షలాది మొక్కలను నాటినట్లయితే పచ్చదనం పరిశుభ్రత గా ఉంటుందని గ్రీనరీగా గోదావరి పరివాహక ప్రాంతం మారుతుందని గోదావరిలో బోటింగ్ గ్రీనరీగా ఆ ప్రాంతాన్ని మార్చి పార్కులా చేయడంతో కార్మిక కుటుంబాలకు కార్మికులకు భక్తులకు ఆహ్లాదకరమైన పార్కు గోదావరి పరివాహక ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారే అవకాశం ఉంటుంది ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి కార్మికుల శ్రేయస్సు భక్తుల సౌకర్యార్థం గోదావరి సమ్మక్క సారలమ్మ గద్దెల హిందూ స్మశాన వాటిక సమీపంలో బూడిద చెత్తాచెదారం తొలగించాలని కార్మిక వర్గం భక్తులు కార్మిక సంఘాలు కోరుతున్నాయి. సింగరేణి కాలనీలకు సంబంధించిన వ్యర్థపు మురికి నీరు, ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థలకు సంబంధించిన రసాయనలతో కూడిన విషపూరిత నీరు బూడిద నీరు నేరుగా గోదావరిలో కలవడం వల్ల గోదావరి నది కలుషితమై నురగలా తేలుతూ భక్తులను అనేక రోగాల బారిన చర్మవ్యాధుల బారిన పడేలా చేస్తుంది. ఇప్పటివరకు గోదావరి నది సమీపంలో ఎస్టిపిలను ఏర్పాటు చేయలేదు గత కొన్నేళ్లుగా ఈ ప్రతిపాదన కాగితాలకే పరిమితం అవుతుంది తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదని ఆరోపణలు ఉన్నాయి ఈ సంస్థలన్నీ కలిసి గోదావరిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమీపంలోని చెత్తాచెదారం బూడిదను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గం కార్మిక సంఘాల నాయకులు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ కోరుతుంది. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సి అండ్ ఎండి స్పష్టమైన ఆదేశాలు జిఎంకు ఇవ్వాలని బూడిద చెత్తాచెదారని తొలగించేందుకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కార్మిక వర్గం కార్మిక సంఘాలు కోరుతున్నాయి.